


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 21-10-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 46 సంచిక : 34 పేజీలు : 09 వెల : 1 రూపాయి

## డియర్ నరేంద్ర.. మీ చొరవ అమోఘం..



గాంధీ నగర్: వాతావరణ మార్పులతో కలిగే వినాశన కరమైన పర్యావసానాల నుంచి భూ గ్రహాన్ని రక్షించేందుకు భారత్ నేతృత్వంలో అంతర్జాతీయ కార్యాచరణకు అడుగు పడింది. పర్యావరణ పరిరక్షణను ఒక సామూహిక ఉద్యమంగా మార్చే దిశగా గురువారం ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లో మిషన్ లైఫ్ ను ప్రారంభించారు. కేవడీయాలోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధానితో పాటు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ ఈ మిషన్ ఆరంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ప్రతిచోటా వాతావరణ మార్పు ప్రభావం కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోపక్క భారత్ చూపిన చొరవను ప్రపంచ దేశాలు ప్రశంసించాయి.

'ఈ వాతావరణ మార్పు అనేది విధానపరమైన సమస్య అనే అపోహ ఉంది. ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు దీనిపై చర్యలు తీసుకుంటాయనే అభిప్రాయం ఉంది. కానీ, ప్రజలు దాని ప్రభావాన్ని అనుభవిస్తున్నారు. కొందరు ఏసీని 17లో పెట్టుకుంటారు.

ఇది వాతావరణంపై దుష్ప్రభావాన్ని చూపుతోంది. జిమ్‌కి వెళ్లేప్పుడు సైకిళ్లను వాడండి. మనవంతుగా జీవనశైలిలో చేసుకునే మార్పులు.. పర్యావరణానికి మేలు చేస్తాయి. ఈ వాతావరణ మార్పు అన్ని చోట్లా మనకు కనిపిస్తోంది. హిమానీనదాలు కరుగుతున్నాయి. నదులు ఎండిపోతున్నాయి. మిషన్ లైఫ్.. ఈ మార్పులను కట్టడి చేసేందుకు ఉపకరిస్తుంది. రీయూజ్, రెడ్యూస్, రీ సైకిల్ అనేవి.. భారత సంస్కృతిలో భాగం. వీటిని తిరిగి మన జీవితంలో భాగం

తరువాయి 2లో..

## భూముల రీసర్వే ఒక మహాయజ్ఞం

- స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లైనా భూములకు కచ్చితమైన రికార్డులు లేవు - రికార్డుల్లో వివరాలు పక్కాగా లేకపోవడంతో ఇబ్బందులు
- 15వేల మంది సర్వేయర్లను రిక్రూట్ చేశాం - అత్యాధునిక పరికరాలను భూ సర్వేకు ఉపయోగిస్తున్నాం
- విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లను ఉపయోగిస్తున్నాం- భూముల రీసర్వేతో రికార్డులను అప్‌డేట్ చేస్తున్నాం
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అవనిగడ్డ (విజయభాను న్యూస్) : స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా భూములకు సంబంధించి పక్కా రికార్డులు లేకపోవడంతో వల్ల ఎన్నో సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వాటిని తొలగించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం అవనిగడ్డ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన రైతుల క్లియరెన్స్ పత్రాల అందజేత కార్యక్రమ బహిరంగ సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు. రైతులకు ఏ సమస్య ఉండకూడదని గత ప్రభుత్వం ఆలోచించ లేదు. భూ యాజమాన్య విషయంలో, చివరికి సరిహద్దుల విషయంలో

తరువాయి 2లో..



## ఇ- క్రాప్ నమోదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : క్షేత్ర స్థాయిలో రైతులు వేసిన పంటలు, ఇ- క్రాప్ లో నమోదైన వివరాలను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున తనిఖీ చేశారు. గురువారం ఉదయం ఆనందపురం మండలం లోని భోని, సిరసపల్లి గ్రామాలలో పర్యటించి ఆ గ్రామాలకు చెందిన రైతులతో మాట్లాడి, రికార్డుల్లో నమోదు చేసిన వివరాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ప్రతీ రైతు వివరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. భూముల సర్వే నంబర్లు, పొలాల విస్తీర్ణం, రైతులు ఏ రకం పంటను ఎంత విస్తీర్ణంలో వేశారో, విత్తనాలు ఎక్కడ తీసుకున్నారో తదితర వివరాలు తెలుసుకున్నారు. ఆయా భూములకు నీటి సదుపాయంపైనా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ, స్థానిక తహసీల్దార్ రామారావు, గ్రామ సర్పంచ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు

## చట్టసవరణకు గవర్నర్ ఆమోదం



అమరావతి, (విజయభాను న్యూస్) : అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు ఉద్దేశించిన చట్టసవరణలకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలిపారు. అర్హులైన పేదలకు అమరావతిలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చట్ట సవరణ చేశారు. సీఆర్డీఏ, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్ట సవరణలకు ఆమోదం తెలుపుతూ గవర్నర్ గురు వారం నోటిఫికేషన్ జారీ చేశారు. పాలకవర్గంతోపాటు ప్రత్యేక అధికారి కూడా

తరువాయి 2లో..

## టపాసులకు ఖర్చు చేసే బదులు.. స్వీట్లు కొనుక్కోండి : సుప్రీంకోర్టు

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో బాణసంచా నిషేధాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేయాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీనిపై తక్షణమే విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చుకునే వీలు కల్పించాలని వ్యాఖ్యానించిన సర్వోన్నత న్యాయస్థానం.. టపాసుల కోసం చేసే ఖర్చుతో మిఠాయిలు కొనుక్కోవాలని సూచించింది. కాలుష్యాన్ని నివారించే ప్రయత్నాల్లో భాగంగా దిల్లీ రాష్ట్ర ప్రభుత్వం బాణసంచాపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయితే ఈ నిషేధాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ వ్యాజ్యాలపై అత్యవసర విచారణ చేపట్టాలని భాజపా ఎంపీ మనోజ్ తివారీ కోర్టును అభ్యర్థించగా.. అందుకు న్యాయస్థానం నిరాకరించింది. కాగా.. టపాసుల నిషేధాన్ని వ్యతిరేకిస్తూ దిల్లీ హైకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.

### అధ్యక్షుడిగా ఎంత మాట్లాడాలో

## అంతే మాట్లాడతా

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



విజయవాడ, (విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను తెదేపా అధినేత చంద్రబాబు కలవడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. విజయవాడలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సునీల్ ధియోదర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. విశాఖలో పవన్‌కల్యాణ్‌ను నిర్బంధించారని.. ఆయన నిర్వహించాల్సిన 'జనవాణి' కార్యక్రమాన్ని అడ్డుకున్నారని సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు సరికాదన్నారు. కన్నా లక్ష్మీనారాయణ

తరువాయి 2లో..






# ఎన్‌సీఆర్‌సీ వైస్ చైర్మన్ గా వెన్నెల సన్నిబాబు నియామకం





విశాఖపట్నం (విజయభాను న్యూస్): నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ (జాతీయ వినియోగదారుల హక్కుల కమిటీ) వైస్ చైర్మన్ గా వెన్నెల సన్నిబాబు ను ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కమిటీగ (గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్) గ విధులను అప్పగించింది. బుధవారం నరసింహ నగర్, సాలిగ్రామ పురం నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆఫీసులో ప్రమాణ స్వీకారం చేశారు.ఇందులో ముఖ్య అతిథులుగా నేషనల్ బిసి అధ్యక్షురాలు రమ్యశ్రీ మరియు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ ఏం వి ఎల్ నాగేశ్వర రావు , డిప్యూటీ చైర్మన్ కె. సిద్దు రాయి అధ్యక్షన వెన్నెల సన్ని బాబు అనే నాకు విధులను అప్పగించారు. ముఖ్యంగా లాలం ఉమామహేశ్వరరావు గారు, బాబ్జి, ఆర్. రమేష్ ప్రోత్సాహంతో జరిగింది. నా విధులను న్యాయబద్ధంగా నిర్వహిస్తానని ప్రమాణ పూర్వకంగా తెలియజేస్తున్నాను.నా యొక్క ఫోన్ కాంటాక్ట్ నెంబర్లు 8520031048, and 6281642253

# అన్న ప్రసాదం ట్రస్టుకు రూ లక్ష 10 వేలు విరాళం



తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్): ప్రకాశం జిల్లా అనగర్ల పూడికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు సి పి వెంకటేష్ అన్న ప్రసాదం ట్రస్టు కు రూ 1.10 లక్షల విరాళం అందించారు. తిరుమల లో గురువారం టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి కి ఈ మేరకు చెక్కు అందించారు. హైదరాబాదులో స్థిరపడిన వెంకటేష్ తెలంగాణ రాష్ట్రం తరపున అండర్ 19 మ్యాచ్ ఆడారు. ఇందుకు గాను బీసీసీఐ అతనికి రూ 1.10 లక్షల పారితోషికం అందించింది. తన మొదటి చెక్కును తిరుమల స్వామి వారికి విరాళంగా అందివ్వాలనే ఉద్దేశ్యంతో తన తండ్రి విజయ్ తో కలసి చెక్కు ను చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కి అందించారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



గాజువాక (విజయభాను న్యూస్ ): కుల,మత,వర్గ,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 65 వ వార్డు,భానోజీతోట రోడ్డు నంబర్-5 శివారున 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న వరదనీటి కాలువ,కల్వర్టు,సీసీ రోడ్డు నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ కొండ ప్రాంతాలతో ముడిపడివున్న కోలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కాలువ సరిగా లేకపోవడం వలన భారీ వర్షాల సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జీవీఎంసీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహచలం,స్థానిక నాయకులు మద్దాల అప్పారావు,నాగిశెట్టి శ్రీను,ఓలేటి నూకరాజు,ఇరోతి గణేష్,కంబాల తాతారావు, వెంకటరావు,వేణు,నాయుడు మేస్త్రీ, వెంకటయ్య,జుత్తు లక్ష్మీ, సుందరరావు, లోకనాధం, మంగునాయుడు,యర్రా సతీష్,అడిగర్ల రమణ,అర్జున్,డీఈ ఎం ఆర్ హెచ్ అప్పారావు,ఏఈ సుబ్బారావు,వర్క్ ఇన్స్పెక్టర్ గోపాల్,శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలలో మౌళిక వసతులు కల్పించండి

- జివిఎంసి కమిషనర్ పి.రాజా బాబు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జివిఎంసి పరిధిలోని స్మశాన వాటికలలో మౌళిక వసతులు కల్పిస్తామని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-6, 68వ వార్డు పరిధిలోని అక్కిరెడ్డిపాలెం, గుడివాడ అప్పన్న కోలనీ, తిరుమల నగర్, వడ్లపూడి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు తెలుసు కున్న కమిషనర్ అక్కిరెడ్డిపాలెం, అప్పన్న కోలనీలో ఉన్న స్మశాన వాటికలలో ప్రహరి, విద్యుత్, మంచినీరు, వాచ్ మెన్ మొదలైన మౌళిక వసతులు ఏర్పాటుకు అంచనాలు తయారు చేయమని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులో కాలువలు, రోడ్లు శుభ్రపరచాలని, క్లాప్ వాహనాలు రోజూ ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించేలా చూడాలని ఆదేశించారు. వార్డులో యూజర్ చార్జీలు వసూలు వేగవంతం చేయాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. అనంతరం 87వ వార్డులో శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధంతో కలసి తిరుమల నగర్లో స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా గుడ్డ, నార సంచులు పంపిణీ చేసారు. అనంతరం గాజువాక జోనల్ ఆఫీసులో సఫాయి కర్మచారి వారిచే కొనుగోలు చేసిన రెండు జేసిబిలను స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ స్టాలిన్ తో కలసి ప్రారంభించారు. ఈ రెండు జేసిబిలు అద్దె ప్రాతిపదికపై మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అందించారని తెలిపారు.



# ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను కాపాడిన ఎస్ఐ



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): నగరంలోని ఎం.వి.పి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వివాహిత మహిళ నిన్న కుటుంబ కలహాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడం జరిగినది, సదరు ఫిర్యాదు పై మహిళ యొక్క భర్త, వదినను గురువారం కౌన్సిలింగ్ నిమిత్తం స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ ఉండగా, ఫిర్యాదు ఇచ్చిన మహిళ ఫోన్ మాట్లాడుతూ బయటకు వెళ్లి ఆత్మహత్య కు ప్రయత్నిస్తూ కిరోసిన్ పోసుకొంది,సదరు మహిళ తాలూకా భర్త, వదినలు అక్కడే ఉన్నా, విషయం తెలుసుకొని తక్షణమే అక్కడకు ఎస్.ఐ ఎం.శ్రీనివాస్ చేరుకొని ధైర్యం చేసి ఆమెను కాపాడే ప్రయత్నం చేస్తూ, మంటలను ఆర్పుతూ ఆసుపత్రికి తరలించారు. సదరు మహిళ చికిత్స తీసుకొంటూ మరణించినది.

మహిళను రక్షించే క్రమంలో సదరు ఎస్.ఐ శ్రీనివాస్ కి చేతికి తీవ్రమైన కాలిన గాయాలు అయి, ఆసుపత్రి లో చికిత్స తీసుకోవడం జరిగినది. ఎస్.ఐ చొరవ తీసుకొని చేసిన ఈ ప్రయత్నాన్ని సంఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న సిబ్బంది మరియు ప్రజలు ప్రశంసించారు.

మొదటి పేజీ తరువాయి

# డియర్ నరేంద్ర.. మీ చొరవ అమోఘం..

చేసుకోవాలి' అని ప్రధాని సూచించారు.

ఈ సందర్భంగా గుటెర్రస్ జీ 20 దేశాల సామర్థ్యాన్ని ప్రస్తావించారు. 'జీ 20 దేశాలు 80 శాతం గ్రీన్‌హౌస్ గ్యాస్‌ను విడుదల చేస్తున్నాయి. మరోపక్క ఆ దేశాలే ప్రపంచ జీడీపీలో 80 శాతం వాటాను కలిగిఉన్నాయి. స్థిరమైన జీవనం వైపు నడిపించే శక్తి, ప్రకృతిని పరిరక్షించే సామర్థ్యం వాటికి ఉన్నాయి' అని అన్నారు.

ఇదిలా ఉంటే.. ఈ మిషన్ లైఫ్ ప్రారంభంపై ప్రపంచ దేశాలు భారత్‌ను కొనియాడాయి. 'డియర్ ప్రైమ్ మినిస్టర్, డియర్ నరేంద్ర, ఇతర సిబ్బంది, స్నేహితులకు నమస్తే. ఈ ప్రత్యేక సమయంలో నేను మీ వద్ద ఉండాలనుకున్నాను. భారత్ ప్రారంభించిన ఈ మిషన్ విజయం సాధించేలా ఫ్రాన్స్ కూడా కలిసి పనిచేయాలనుకుంటోంది' అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ సందేశం పంపారు. మడగాస్కర్, జార్జియా, బ్రిటన్ వంటి పలు దేశాలు ఈ ప్రయత్నాన్ని ప్రశంసించాయి.

# భూముల రీసర్వే ఒక మహాయజ్ఞం

స్పష్టత లేకపోవడంతో కార్యాలయాలు, కోర్టుల చుట్టూ కొన్నేళ్లుగా తిరుగుతున్నా సమస్యలు కొలిక్కి రావడం లేదు. అందుకే భూముల రీసర్వేను ఒక మహాయజ్ఞంలా నిర్వహిస్తున్నాం. శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టామని సీఎం జగన్ గుర్తు చేశారు. పదిహేను వేల మంద సర్వేయర్లను ఇందుకోసం రిక్రూట్ చేశాం. కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక పరిజ్ఞానంతో భూముల రీసర్వే చేస్తున్నాం. విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లను.. రోవర్లను కూడా ఉపయోగిస్తున్నాం. సరైన సరిహద్దులను మార్క్ చేసి, రికార్డులను అప్‌డేట్ చేసి, హక్కు పత్రాలను అర్హులకు అందజేస్తున్నాం అని సీఎం జగన్ తెలిపారు.

ఇక.. చుక్కల భూములని, అనాధీన భూములని నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు పరిష్కారం చూపించాం. 22(1) ఏ కింద నిషేధిత భూముల సమస్యను పరిష్కరిస్తూ రైతులకు పట్టాలు అందించే కార్యక్రమం ఇవాళ మొదలుపెట్టాం. నవంబర్‌లో 1,500 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి సరిహద్దులు నిర్ణయించడంతో పాటు భూహక్కు పత్రాలు అందజేస్తాం. అంతేకాదు.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం గ్రామాల్లో ఉండేలా అడుగులు వేస్తున్నామని, తద్వారా గ్రామాల్లోనే రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకుంటామని రైతన్నలను ఉద్దేశించి సీఎం జగన్ ప్రసంగించారు. రైతులకు తమ తమ భూములపై పక్కా పత్రాలతో సర్వహక్కులు అందేలా చూడడమే తమ అభిమతమని ఆయన స్పష్టం చేశారు.

## అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు చట్టసవరణకు గవర్నర్ ఆమోదం

నిర్ణయం తీసుకునేలా సీఆర్‌డీఏ చట్ట సవరణ చేశారు. మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తూ గవర్నర్ నోటిఫికేషన్ ఇచ్చారు. రాజధాని ప్రాంతంలోని వారికే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ఈ చట్ట సవరణ చేశారు.

## అధ్యక్షుడిగా ఎంత మాట్లాడాలో అంతే మాట్లాడతా

పెద్దలని వ్యాఖ్యానించిన సోము.. ఆయన విషయంలో తాను స్పందించ నన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంత వరకు మాట్లాడాలో అంతే మాట్లాడతానని చెప్పారు. రోడ్ మ్యాప్ ఇవ్వాలని పవన్ అడుగుతున్నారని.. ఆ విషయం తమ పార్టీ పెద్దలు నిర్ణయిస్తారని తెలిపారు. పవన్‌కు భాజపా పెద్దలతో సన్నిహిత సంబంధాలు న్నాయని.. రెండు పార్టీలూ కలిసే ముందుకెళ్తాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను తమ పార్టీ పెద్దలకు వివరించామని తెలిపారు. రైతు సంబంధిత పథకాలను సొంత పథకాలుగా సీఎం జగన్ ప్రచారం చేసుకుంటున్నారని.. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామన్నారు. రాజమహేంద్రవరంలో అమరావతి రైతులపై వైకాపా దాడిని ఆయన ఖండించారు. ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదని చెప్పారు. దాడులను ప్రేరేపించింది వైకాపా నేతలేనని ఆరోపించారు.

## 3 నెలల కిందటే ప్రేమ పెళ్లి.. పెట్రోల్ పోసుకొని వివాహిత ఆత్మహత్య



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): విశాఖ నగరంలో విషాదం చోటుచేసుకుంది. ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్ ముందు ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. శ్రావణి అనే మహిళ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. అప్రమత్తమైన పోలీసులు ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆమె మృతిచెం దింది. మంటలార్పేందుకు ప్రయత్నించిన ఎస్సైకు గాయాలయ్యాయి.

వివరాలు.. గుంటూరుకు చెందిన శ్రావణికి, విశాఖకు చెందిన వినయ్‌తో మూడు నెలల కిందటే ప్రేమ వివాహం జరిగింది. వినయ్‌కు మద్యం అలవాటు కారణంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో భర్త మద్యానికి బానిసై తనను వేధిస్తున్నాడని పోలీసులకు శ్రావణి ఫిర్యాదు చేసింది. భార్యభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు పోలీసులు గురువారం పోలీస్ స్టేషనకు పిలిపించారు. దంపతులకు ఎస్సై శ్రీనివాస్ కౌన్సిలింగ్ ఇస్తుండగానే ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరిగింది. మనస్తాపంతో స్టేషన్ బయటికి వచ్చిన శ్రావణి.. ఒంటిపై పెట్రోల్ పొసుకొని నిప్పంటించుకుంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మంటలు ఆర్పేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఎస్సై శ్రీనివాస్ చేతికి గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన శ్రావణిని పోలీసులు సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందింది. పోలీసులు గుంటూరులోని శ్రావణి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి.. భర్తను అదుపులోకి తీసుకున్నారు.

## 87 వ వార్డు సమస్యలపై జీవీఎంసీ కమిషనర్ రాజబాబుకు వినతిపత్రం




గాజువాక (విజయభాను న్యూస్ ): 87 వ వార్డ్ లో జీవీఎంసీ కమీషనర్ రాజబాబు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పర్యటన లో భాగంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆధ్వర్యంలో 87 వ వార్డ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ ఔట్లెట్ ఏర్పాటుకొరకు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువలు ను అందుబాటులో తీసుకుని రావాలని కోరుతూ జీవీఎంసీ కమీషనర్ ను కలిసి గురువారం వినతిపత్రం ఇవ్వటం జరిగింది.అలాగే వార్డులో ఉన్న పలు సమస్యలపై 87 వార్డ్ పరిధిలో వడ్లపూడి మెయిన్ రోడ్డు నుంచి కణితి గాంధీ బొమ్మవరకు తారు రోడ్డు వేయుటకు, 87 వ వార్డులో ఉన్న ప్రధాన కాలవకు నిధులు కేటాయించి డ్రైనేజీ వ్యవస్థ బాగుచేయాలనీ, ఇటీవల ఐ ఓ సి సంస్థ గ్యాస్ లైన్ కోసం తవ్విన రోడ్డు లను ఐ ఓ సి వారితో బాగు చేయుంచాలని కోరుతూ వార్డ్ వైయస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే నాగిరెడ్డి తో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జీవీఎంసీ కమీషనర్ రాజబాబు స్పందిస్తూ సంబంధించిన అధికారులతో మాట్లాడి పనులు అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారని వైకాపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమీషనర్ పొందూరు సింహాచలం, 87 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవిందా,, ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్, ఆడారి శ్రీను, పిన్నింటి సంతోష్, బోండా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎంపీపీ పైలా




పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరవాడ మండల ఎం.పి.పి పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు.అనంతరం నాడు నేడు కింద ప్రభుత్వం 55 లక్షల రూపాయలు నిధులు మంజూరైనవని ఈసందర్భంగా కళాశాల లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను గురించి సర్వశిక్షాఅభియాన్ ఏ.ఈ రత్నకల,కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఎం.ఈ.ఓ సునీత, సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు ,మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు తదితరులతో కళాశాల లో సమావేశం నిర్వహించి, తంగతి గదులను పరిశీలించి చేపట్టాల్సి అభివృద్ధి పనులు గురించి చర్చించారు. అనంతరం కళాశాల అభివృద్ధి పనులు నాణ్యతగా ఉండాలని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అతిత్వరలోనే పెందుర్తి ఎమ్మెల్యే అధీప్ రాజ్ తో శంఖుస్థాపన చేస్తారని సంబంధిత అధికారులును ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , ఉప సర్పంచ్ బండారు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారవు, విద్యాశాఖా అదికారణి సునీత , యస్ యస్ ఎ ఎఇ రత్న కల , ఇంజనీరింగ్ అసిస్టెంట్ నరసింహ, కళాశాల లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

**- జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ ఛైర్మన్ వెన్నెల సన్నిబాబు**



సబ్బవరం (విజయభాను న్యూస్) : వినియోగదారుల ఎటువంటి సమస్యలు అయినా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి తనవంతు సహకారాన్ని అందిస్తానని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వైస్ ఛైర్మన్ చిన్నయ్య పాలెం గ్రామానికి చెందిన వెన్నెల సన్నిబాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన సబ్బవరం మండల విలేకరులతో మాట్లాడుతూ తాను చేసినటువంటి సేవలు గుర్తించి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఏపీ స్టేట్ కమిటీ తనను జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషన్ వైస్ ఛైర్మన్ గా నియమించడంపై ఆయన సర్వత్ర సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం విశాఖపట్నంలో నరసింహ నగర్ సాలిగ్రామపురం నేషనల్ కన్జ్యూమర్స్ రైట్స్ కమిషన్ కార్యా లయంలో ఆయన ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేషనల్ బీసీ అధ్యక్షురాలు రమ్యశ్రీ జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు డిప్యూటీ ఛైర్మన్ కె సిద్ధు రాయి పాల్గొని తనకు ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ అరుదైన పదవి రావడానికి కారుకులైన లాలం ఉమా మహేశ్వర రావు బాబ్జి రమేష్ లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచినటువంటి నమ్మకాన్ని ఉమ్మి చేయకుండా ప్రతి ఒక్కరు సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోవడంలో శక్తివంచలు లేకుండా పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.అయితే వినియోగదారులు తమ సమస్యలను ఈ క్రింది నెంబర్లకు ఫోన్ ద్వారా తెలపాలని కోరారు. ఫోన్ నెంబర్లు 8500 31048,, 628 164 2253.

# కలిసిరండి .. అభివృద్ధి చూపిస్తాం

**- మాడుగుల టిడిపి నాయకులకు వైసీపీ నేతలు సవాల్ - ఆర్భాటాల కోసం మాట్లాడితే ఊరుకోం**

**- ఒక పార్టీలో ఉండి గ్రూపులుగా విడిపోయి మాట్లాడటం సిగ్గుచేటు**



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మాడుగుల నియోజక వర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి వస్తే ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సారథ్యంలో జరిగిన అభివృద్ధి ఏమిటో చూపిస్తామని మండల వైసీపీ నాయకులు సవాల్ విసిరారు. స్థానిక రైవాడ అతిథిగృహం వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పిటిసి కర్రీ సత్యం, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, మండల వైసిపి అధ్యక్షులు బూరె బాబురావు మాట్లాడారు. అడ్రస్ లేని నాయకులు, కూలీ ఇచ్చి పదిమందిని వెంటబెట్టుకొని, పార్టీలో ఏ స్థాయి నాయకుడో తెలియని పైలా ప్రసాదరావు స్థాయిని మరిచి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును విమర్శించడం ఏమిటన్నారు. అభివృద్ధి చేయడంలో డిప్యూటీ సీఎం ఆయనకాయనే సాటిని అన్నారు. అధినాయకుడు దగ్గర గొప్పల కోసం తలాతోకా లేని మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. వీటితో పాటు ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు డిప్యూటీ సీఎం బూడి సారథ్యంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతుంటే అవి చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, మీకు దమ్ముంటే నియోజకవర్గంలోని 111 పంచాయతీల్లో ఏ ఒక్క పంచాయతీలోనైనా పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. పి వి జి కుమార్ గతంలో వైసీపీ పార్టీలో చేరి బి ఫారం పొంది జడ్పిటిసి గా పోటీ చేసి గెలుపొందిన మీరు బోయిలకింతాడలో పోటీ చేసి తనపై గెలవాలని బూరె బాబురావు సవాల్ చేశారు. ఎన్నికల సమయంలో వచ్చి హడావుడి చేసి టిక్కెట్ రాకపోతే తిరిగి వెళ్ళిపోయే నాయకుడు పైలా అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అభివృద్ధిలో భాగంగా దేవరాపల్లిలో ఎందుకు పనికిరాని వృక్షాలు, ప్రమాదాలకు నిలయంగా మారడంతో అధికారులు అనుమతి మేరకు చెట్లు తొలగించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో దేవరాపల్లి పి.హెచ్.సి ఆదర్శనీయంగా ఉంటుందన్నారు. దీనికి సంబంధించిన పనులు చేపట్టే దిశగా ఉన్నాయన్నారు. మీలోనే ఒక కలయిక లేక కొట్టుమిట్టాడుతున్నారని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రజలు మరల బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింత బుల్లి లక్ష్మి వెంకటరమణ, రంగళి నారాయణమ్మ, వరదరెడ్డి లలితానాయుడు, దాసరి గోపి, సబ్బవరపు మలిబాబు, చల్లా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 22 న స్వర కళానిధి చిత్ర గీతాలు

**- పోస్టర్ విడుదల చేసిన మేయర్**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్వర కళానిధి సాంస్కృతిక సినీ సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22 న మంచుకురిసే వేళలో శీర్షికన సినీ సంగీత విభావరి జయప్రదం కావాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కోరారు. గురువారం ఉదయం పెద గదిలి లో గల మేయర్ క్యాంపు కార్యాలయంలో కార్యక్రమ గోడ పత్రికను గొలగాని హరి వెంకట కుమారి ఆవిష్కరించారు.




ఈ సందర్భంగా స్వర కళానిది అధ్యక్షుడు రైల్వే ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 22 న సాయంత్రం 6 గంటలకు డాబా గార్డెన్స్ అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సినీ సంగీత విభవరిలో ప్రముఖ గాయనీ గాయ కులు పలు చిత్ర గీతాలు ఆలపిస్తాన్నారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, గాయకులు విశ్వనాధ ఫణింద్రలు పాల్గొన్నారు. - చెన్నా

# శివాలయాల్లో కార్తీక మాసం ఏర్పాట్లు

**దేవదాయ శాఖ ఏసీ శిరీష**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెల 26వ తేదీ నుండి కార్తీకమాసం ప్రారంభం కానుండడంతో శివాలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విశాఖపట్నం జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారిణి కె. శిరీష ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను ఆదేశించారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో దేవాలయ కార్యనిర్వహణాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుండి వచ్చే నెల 23వ తేదీ వరకు కార్తీక మాసం సందర్భముగా పర్వదినాలైన కార్తీక సోమవారాలు, కార్తీక శుద్ధ ఏకాదశి, కార్తీక పౌర్ణమి వంటి పర్వదినములలో కట్టుదిట్టముగా ఏర్పాట్లు నిర్వహించాలని సూచించారు. ముఖ్యముగా పెండాల్సు, క్యూ లైన్లు, శానిటేషను, ప్రసాదముల నాణ్యత విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భక్తులకు మెరుగైన మంచినీటి సౌకర్యము, బాత్ రూంలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.కార్తీక మాసం సందర్భముగా భక్తులు దీపాలు పెట్టే ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్తీక మాసం విధులు నిర్వహించుటకు సుమారు 100 మంది ప్రత్యేక సిబ్బందిని వివిధ దేవాలయాలకు డిప్యూట్ చేస్తామని తెలిపారు.జిల్లాలో గల పలు శివాలయాల్లో కార్తీక మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు.ఆర్. కె. నగర్ లోని శ్రీ రామ లింగేశ్వర స్వామివారి ఆలయము, వెంకోజీపాలెం లోని శ్రీ రామానంద జ్ఞానా నంద ఆశ్రమం, సీతంపేటలోని శ్రీ పార్వతీశ్వర అమ్మవారి ఆలయం, అస్సాం గార్డెన్స్ లోని శ్రీ శివరామకృష్ణ స్వామి వారి ఆలయం, రైల్వే న్యూ కాలనీ లోని శ్రీ ఉమా నీలఖంఠేశ్వర స్వామివారి ఆలయము, గుడిలోవ లోని శ్రీ రంగనాధ స్వామివారి ఆలయం,పినగాడిలోని శ్రీ గణేష్ పార్వతీ సమేత చౌడేశ్వర స్వామివారి ఆలయం,సత్యనగర్ లోని శ్రీ సోమేశ్వర స్వామివారి ఆలయం సాయినగర్ లోని . శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయం, బీచ్ రోడ్డు లోని శ్రీ ప్రసన్న పాండురంగా స్వామివారి ఆలయం, సూర్యాబాగ్ లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయం, నక్కవానిపాలెం లోని శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారి ఆలయము, ఎన్. ఏ. డీ. కొత్త రోడ్డులోని శ్రీ ప్రమధ ఉమా విశ్వేశ్వర స్వామివారి దేవస్థానం, దొండపర్తి లోని శ్రీ రామమందిరం మరియు పరదేశమ్మ అమ్మవారి దేవస్థానం, లాసెన్స్ బే కాలనీలోని. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాల్లో అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనర్ కె.శిరీష తెలిపారు.

# దేశానికే ఆదర్శంగా సీఎం జగన్ పాలన

**పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ**



కొయ్యూరు (విజయభాను న్యూస్) : దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగొల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. కొయ్యూరు మండలం రొబ్బసింగి, గొప్పువీధి, నిమ్మలపాలెం, తురపాడ గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 152 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సంక్షేమ పథకాలు ఎలా అమలు అవుతున్నాయని ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఆ దిశగా సంక్షేమ డబ్బులతో ఉపాధి పొందే మార్గాలను అన్వేషించాలని ఆమె సూచించారు. కమ్యూనిస్టు పాలిత రాష్ట్రమైన కేరళ, పంజాబ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకొని అక్కడ కూడా అమలు చేయాలని ఆలోచన చేస్తున్నాయంటే జగన్‌మోహన్‌రెడ్డి విజన్ ఎటువంటిదో అర్థం చేసు కోవచ్చునన్నారు. ఇంత గొప్ప పాలనందిస్తున్న సమయంలో దుష్టశక్తులు ఎన్ని కలిసినా జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేసే తిరిగి లేని విజయాన్ని సాధిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈసారి 175కి 175 స్థానాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పిటిసి వారా నూకరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, ఎంపిటిసి బిడిజాన అప్పారావు, డౌనూరు సర్పంచు పొట్టిక భవాని, మల్లంపేట సర్పంచ్ ఆర్. వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ఎ.రమణ, నూకాలమ్మ, ఎంపీటీసీ ఎస్.మల్లేశ్వరి, నల్లగొండ సర్పంచ్ రాజ్ కుమారి, గొకరి సర్పంచ్ ముసిలినాయుడు బకులూరు సర్పంచ్ పొట్టిక శ్రీను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ, సుధాకర్, గంగాధర్, శ్రీరామ్మూర్తి, బాబ్జి, సూరిబాబు, శేఖర్, సురేష్, అచ్చిరాజు, బంటు బుజ్జి, గాంధీ, రామరాజ్యం, లక్ష్మణ్, రాజులమ్మ, సావిత్రి, పోతురాజు, లాలం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతులు తీసుకోవాలి

**కొయ్యూరు ఎస్సై రాజారావు**



కొయ్యూరు (విజయభాను న్యూస్) : బాణాసంచా విక్రయాలకు అనుమతులు తీసుకోవాలని, అనుమతులు లేకుండా గ్రామాల్లో బాణాసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కొయ్యూరు ఎస్సై రాజారావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న జరగనున్న దీపావళి పండుగకు సంబంధించి, బాణాసంచా విక్రయాలకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలని సూచించారు. బాణాసంచా విక్రయాలు చేసే వ్యాపారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

## సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా సునీల్



పరవాడ : పెందుర్తి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో..కన్వీనర్ గా పరవాడ మండలమూ పెద ముషిడివాడ పంచాయితీకి చెందిన సునీల్ ను పార్టి అధిష్టానం నియమించారు. ఈసందర్భంగా అయన స్దానిక విలేఖర్లుతో గురువారం మాట్లడుతూ నాపై ఎంతో నమ్మకంతో పార్టి అదిష్టానం పెందుర్తి నియోజక వర్గం కో-కన్వీనర్ గా నియమించి నందుకుగానూ వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కి మరియు అనకాపల్లి జిల్లా కన్వీనర్ చందు యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## దాబుగుడ బహిరంగ సభకు తరలిరండి

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్)మండలం లోని మదలా పంచాయితీపరిధిలో గల దాబుగూడ గ్రామం లో , 23న బహిరంగ సభకుతరలి రావాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో దాబుగుడ గ్రామం లో పిలుపునిచ్చారు గ్రామస్తులు అనుమతి లేకుండా మా కొండ పోడు కోసం దొంగతనం సంతకం చేసిన అధికార పార్టీ నాయకులను పంచాయతీ నుంచి తరిమికొట్టాలని దాబు గుడ గ్రామస్తులు పిడికిలు భీగిస్తునామన్నారు 2019 సంవత్స రంలో కూడా మా కొండల్లో ఎటువంటి సమాచారం ఇవ్వ కుండా మా కొండ కోసం దొంగ సంతకాలు చేసి ప్రయత్నం చేసిన కొంతమంది నాయకులు తమ పద్ధతులు మార్చు కోవాలని 2019 నుంచి మేము బాక్సైట్ వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుంటే కొంత మంది దొంగతనంగా సర్వే నిర్వహిస్తున్నారని మేము ఈ కొండమీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని అదే ఊటగడ్డలో నీరు ఉపయోగించుకుంటున్నామని పంట పొలాలకు ఇదే నీరు ఉపయోగిస్తున్నామని మా అనుమతి లేకుండా సర్వేలు నిర్వహిస్తున్న నాయకులను సహించేది లేదని డాబుగుడగ్రామస్తులు గురువారం డిమాండ్ చేస్తున్నామన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఆకలిలో అగ్రస్థానం

ప్రపంచ ఆకలిసూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్)లో భారతదేశం 107వ స్థానంలో ఉంది. జాబితాలో ఉన్నది 121 దేశాలే. విశేషమేమంటే, ఆహారసంక్షోభం ఎదుర్కొంటున్న శ్రీలంక 64వ(స్థానంలోనూ, పాకిస్థాన్ 99వ స్థానంలోనూ ఉన్నాయి. ఆసియాలో నేపాల్, భూటాన్ కంటే కూడా మనమే వెనుకబడి, అంతర్గత సంక్షోభంతో తీసుకుంటున్న అఫ్ఘానిస్థాన్ కన్నా మెరుగ్గా ఉన్నామంతే. ఎన్డీయే ప్రభుత్వం సాధించిన మరో అద్భుత విజయం అంటూ బీజేపీ వ్యతిరేక పార్టీలు, నాయకులు విమర్శలు చేస్తున్నారు. అచ్ఛేదిన్, అభివృద్ధి నినాదాలకే పరిమితమై, మోదీ పాలనలో దేశం ఆకలికేకల దిశగా పయనిస్తోందని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ లెక్కల్లో శాస్త్రీయత లేదని వాదిస్తోంది. అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ దెబ్బతీయడానికి ఇలా తక్కువ ర్యాంకు ఇచ్చారనీ, మూడువేల మందిని ఒక యూనిట్‌గా తీసుకొని పోషకాహార లోపాన్ని లెక్కించే విధానంతో సరైన ఫలితాలు రావనీ, జీహెచ్ఐ పరిగణనలోకి తీసుకున్న నాలుగు అంశాల్లో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవే కనుక, దీనిని జనాభా మొత్తానికి ఆపాదించలేమని కేంద్రప్రభుత్వం వాదిస్తోంది. అంతర్జాతీయంగా భారతదేశం పరువు మాత్రమే దిగజార్చే ఉద్దేశం ఎవరికి ఎందుకు ఉంటుందో తెలియదు. భారత్ అద్భుతం, అమోఘం అన్న నివేదికలను ఉధృతంగా ప్రచారం చేసుకోవడం, వ్యతిరేకంగా వస్తున్నవాటిని కొట్టిపారేయడం ఒక విధానంగా ప్రభుత్వం పెట్టుకున్నట్టుంది. ప్రపంచ ఆకలిసూచీ గణాంకాల సేకరణలో సంబంధిత సంస్థలు భారత్ కంటూ ప్రత్యేకంగా ఒక విధానాన్ని పాటించేదేమీ లేదు. అన్ని దేశాలతో సమానంగానే ఇక్కడి లెక్కలూ, నమూనాలూ ఉంటాయి. ఇక, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సూచీలను కొట్టిపారేయడంలో ఏమాత్రం ఔచిత్యం లేదు. పోషకారలేమి, ఐదేళ్ళలోపు పిల్లల్లో మరణాలు, గిడసబారినతనం, కండరాల క్షీణత వంటివి ఎంతో ముఖ్యమైనవి, తీవ్రమైనవి. ఆయా రంగాల్లో భారత్ దుస్థితిని తెలియచెప్పే ప్రతీ అంతర్జాతీయ నివేదికనూ తప్పుబట్టడమో, దానిని కుట్రగా తీసిపారేయడం వల్లనో ప్రయోజనం లేదు. ఈ లెక్కలు ప్రభుత్వానికి నచ్చకపోయినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి తీవ్రతను తెలియచెబుతున్నాయి. దేశంలో ఆకలి లేనేలేదని ప్రభుత్వం నిజంగా నమ్మిన పక్షంలో, దేశవ్యాప్తంగా ప్రభుత్వమే సమగ్ర స్వతంత్ర అధ్యయనం చేయించి, ఆ వివరాలను ప్రకటిస్తే దాని వాదనకు విశ్వసనీయత సమకూరుతుంది. అటు వంటిదేమీ లేకుండా, డొల్ల విమర్శలు చేస్తూ, నచ్చని నివేదిక లను, అధ్యయనాలను ఆడిపోసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదు. దేశంలో ఆకలిచావులు లేవని ఇటీవల ప్రభుత్వం వాదించినప్పుడు, సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన సూచనలు తెలిసినవే. పోషకాహారలోపం, రక్తహీనత వంటి సమస్యలు నివారించడంలో ప్రభుత్వ పథకాలు ఆశించినంత ఫలితాన్నివ్వడం లేదని పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా ఆవేదన వెలిబుచ్చింది. ఎనభైకోట్లమందికి ఆహారధాన్యాలను ఉచితంగా ఇస్తున్నామని పాలకులు అంటున్నప్పటికీ, అవి వివిధ కారణాల వల్ల ఐదోవంతు మందికి కూడా చేరడం లేదని క్షేత్రస్థాయి సామాజిక కార్యకర్తలు వాదిస్తున్న విషయం తెలిసిందే. ఆహారధాన్యాల ఉత్పత్తిలో దేశం ఎంతో మెరుగుపడినప్పటికీ కూడా ఆదాయ అసమానతలు, ధరలు, పడిపోతున్న ఉపాధి వంటి అనేక కారణాల వల్ల అధికశాతం పేదలకు ఆకలి తీరడం లేదు, పోషకాహారం దక్కడం లేదు. ఆకలి సమస్య దేశంలో గట్టిగానే ఉన్నదని తేలిపోయినప్పుడు, సహేతుకమైన పథకాలతో, సామాజిక వంటశాలలవంటి ప్రయోగాలతో రంగంలోకి దిగాలి. ఒకవైపు ఆర్థికశక్తిగా ఎదుగుతున్నామని అంటున్నప్పుడు, ఆకలిసూచీలో ఇలా వెనుకబడటం దేశానికి అప్రదిష్ఠ మాత్రమే కాదు, రెండింటికీ లంకెలేదన్న వాస్తవాన్ని కూడా తెలియచెబుతోంది. ఉపాధికల్పనకు ఊతమిచ్చే అభివృద్ధి విధానాలకు పాలకులు కట్టుబడాల్సిన సత్యాన్ని తెలియచెబుతోంది. మనం సాధిస్తున్న ప్రగతి, అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు నిరుపేదలకు మేలు చేయడం లేదన్నది వాస్తవం. దేశంలో ఆదాయ అంతరాలు పెరిగిపోతున్నాయని ఎంతమంది మొత్తుకుంటున్నా, ఎన్ని నివేదికలు వెలుగు చూస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. 2030నాటికల్లా ఆకలిని నిర్మూలించాలన్నది ఐక్యరాజ్యసమితి లక్ష్యం.

# క్యాట్ ఒలింపియాడ్ లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్(క్యాట్)ఒలింపియాడ్ లో స్థానిక ఆశీల్ మెట్ట-3 సిబిఎస్ఈ పాఠశాల విద్యార్థులు లెవెల్-1పరీక్ష లో మొత్తం57 మంది లెవెల్-2 కు అర్హత సాధించారు. విజయం సాధించిన విద్యార్థులలో గణిత శాస్త్ర విభాగం లో18 మంది,భౌతిక శాస్త్ర విభాగంలో 20 మంది, రసాయన శాస్త్ర విభాగంలో 19 మంది విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ పోటీ పరీక్షలకు మంచి పునాది వంటిదని, విద్యార్థులు భవిష్యత్ లో ఎదుర్కొనే వివిధ పోటీపరీక్షలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, భయాన్ని దూరంచేస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎమ్ శ్రీ ఎం.వి.సురేష్ విద్యార్థులను అభినందించారు విశాఖ రీజినల్ ఇంచార్జ్ వై. ఆశి బాబు,జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ ఎల్.రాజేష్,డీన్ రామారావు, సి-ఇన్చార్జ్ శ్రీను తదితర ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించండి

### నియోజకవర్గంలో నాయకులకు సూచించిన ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించండి అని నియోజకవర్గంలోని నాయకులకు మున్సిపాలిటీలోని నాయకులకు దిశా నిర్దేశం చేశారు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్.గురువారం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. గ్రామ స్థాయిలో ఓటర్లను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే తనకు వచ్చిన దరఖాస్తులను, తన వద్ద ఉన్న దరఖాస్తులను చూపించి ఓట్లు నమోదుపై సమగ్ర అవగాహన కల్పించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో మంజూరైన పనులపై అందరూ దృష్టి సారించాలన్నారు. త్వరితగతన పనులు పూర్తయ్యేందుకు చొరవ తీసుకోవాలన్నారు. వికేంద్రీకరణలో భాగంగా విశాఖ పరిపాలన రాజధానికే మద్దతు, అమరావతి రైతుల పాదయాత్ర విషయమై శుక్రవారం జిల్లాస్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశంపై నాయకులకు సూచించారు. కార్యక్రమంలో 4 మండలాల నాయకులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, పలువురు జడ్పిటిసిలు, డైరెక్టర్లు, పార్టీ అధ్యక్షులు, చైర్మన్లు, వైస్ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం

## 31 రోజులకు రూ.1.29 కోట్లు

అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను కోవిడ్ నిబం ధనలు పాటిస్తూ గురువారం నిర్వహించారు. గడచిన 31 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.1,29, 25,296/-(ఒక్క కోటి,ఇరవై తొమ్మిది లక్షల, ఇరవై ఐదు వేల,రెండు వందల తొంభై ఆరు రూపాయలు) రాగా బంగారం 54 గ్రాములు,వెండి 652 గ్రాములు లభ్యం కాగా విదేశీ కరెన్సీ యుయస్ఏ డాలర్లు 46,సింగపూర్ డాలర్లు 20,భూటాన్ డాలర్లు 6,ఆస్ట్రే లియా డాలర్లు 5 లభ్యమయ్యాయి దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎన్.సత్యనారాయణ మూర్తి, బాహ్మణులు పాల్గొన్నారు.

# కవి సమయం

## మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయులుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

...కవిత రచన
సి . ప్రతాప్

# స్వామి విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కౌట్స్ కు తృతీయ సోపాన పరీక్ష శిబిరం



గాజువాక (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 67వ వార్డులో గల స్వామి విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో భారత్ స్కౌట్స్ ,గైడ్స్ రాష్ట్ర కార్యాలయం అద్వైర్యంలో గురువారం విశాఖపట్నం స్కౌట్ లకు తృతీయ సోపాన పరీక్షా శిబిరం నిర్వహించడం జరిగింది. ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీవరకు ఎవరి స్కూలులో వారే పరీక్ష నిర్వహించుకుని 23వ తేదీన గ్రాండ్ టెస్ట్ కు జిల్లా పరిషత్ హై స్కూల్ తోట గురువు లో విద్యార్థులందరినీ హాజరు కావాలని ఆదేశించిన కారణంగా మొదటి రోజు స్వామి విద్యానికేతనలో స్కౌట్ పతాకావిష్కరణ గావించి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగింది.

రెండవ రోజు ప్రథమ సోపానం పరీక్ష నిర్వహించి టెంట్ నిర్మాణం ఫ్లాగ్ ఫోల్ నిర్మాణం స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో భాగంగా సాయిరాం నగర్ వీధి రోడ్లు శుభ్రపరచడం జరిగింది. పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి రోడ్డు ప్రక్కన గల మొక్కలను ట్రిమ్మింగ్ చేయించడం, పాఠశాల పరిసరాలలో క్లీన్ చేసి బ్లీచింగ్ చల్లి నీటి కుళాయిల చుట్టూ సుభ్రపరిచారు. తృతీయ సోపానం సంసిద్ధంనకు స్కౌట్ విద్యార్థులు ఖచ్చితముగా వంట చేయుట, ఒక రాత్రి శిబిరంలో నివాసం గడుపుట, పది మైళ్ళు కాలినడకను హైకు చేయుట,అనేక రకాలు ముడులు నిజజీవితంలో ఉపయోగపడేవి నేర్చుకొనుట, రాత్రి వేళల్లో చుక్కలను చూసి దిక్కులను చెప్పగలుగుట. కొలవకుండా వ్యక్తులు వెడల్పులను మదించటం,జండాలను ఉపయోగించి మోర్స్ ,సమా ఫోర్ పద్ధతులలో సమాచారములు పంపుట ఇంకను అనేక రకములైన ప్రథమ చికిత్స విధానములు నేర్చుకుని ఉండవలెనని అధికారులు తెలిపారు. 19వ తేదీ అనగా మొదటి రోజు ప్రవేశ పరీక్ష జరుగుతుండగా డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ వేణుగోపాల సందర్శించి స్కౌట్లను ఆశీర్వదించారు.

అదేవిధంగా జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఎస్వీ రమణ తదుపరి మిగతా రోజులు కార్యక్రమాలు ఏ ఏ విధాలుగా చేయాలో పిల్లలకు వివరించారు.

ఈ కార్యక్రమం మొత్తం సామీ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్, అడ్వాన్స్ కౌంట్ మాస్టర్ హెచ్ డబ్ల్యు బి స్కౌట్స్ డాక్టర్ పాలూరు లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో జరిగినట్లు స్కూల్ కరెస్పాండెంట్ పీ దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి పద్మజ, లక్ష్మి , స్వర్ణ శ్రీ, గైడ్ టీచర్ టీ సూర్య కుమారి,సీనియర్ స్కౌట్స్ కు పాల్గొన్నారు.



# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు

భారత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్ధం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకునేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# గిరిజన వైసీపీ పార్టీ, ఎంపీ, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి



అల్లూరిజిల్లా, పాడేరు (విజయభాను న్యూస్) : బీజేపీ జిల్లా కార్యాలయం వద్దబీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే ప్రతిపాదనతో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ ఏక సభ్యుడిగా కమీషన్ ఏర్పాటు చేయడాన్ని బిజెపి ఎస్టీమోర్చా ఆంధ్రప్రదేశ్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రయ త్నాన్ని వైసీపీ ప్రభుత్వం విరమించుకొని ప్రతిపాదనను వెనక్కు తీసుకోకపోతే గతంలో టిడిపికి పట్టిన గతే వైసీపీకి పడుతుందని ప్రభుత్వాన్ని కురుస ఉమా మహేశ్వర రావు హెచ్చరించారు.టిడిపి ప్రభుత్వం బోయలను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన కారణంగానే టిడిపిని వ్యతిరేకించి గిరిజనులు ముక్త కంఠంతో ఓడించారు.బోయలను ఎస్టీలో చేర్చాలని గత టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చిన సత్యపాల్ కమిషన్ మరియు ఎస్సి,ఎస్టీ కమిషన్ రిపోర్ట్ ఉండగా నేడు శామ్యూల్ ఆనంద్ కమిషన్ ను నియమించడం ఎందుకు జగన్ మొహన్ రెడ్డి ఎన్నికలలో బోయలను పావులుగా వాడుకోవాలని చూస్తున్నారు,ఇది ముమ్మాటికీ బోయలను మోసం చేయడమే.భారత రాజ్యాంగం,అధికరణ 342 ప్రకారం ఇతర కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చమని సిఫారసు చేసేందుకు కమిషన్ ఏర్పాటు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు,ఆయా రాష్ట్రాల ఎస్టీ కమిషన్ లకు ఉండదు.బోయల అంశంలో గతంలో సత్యపాల్ కమిషన్ మరియు ఎస్సి,ఎస్టీ కమిషన్ ఇచ్చిన సిఫార్స్ చెల్లదు,నేడు వైసీపీ ప్రభుత్వం నియమించిన శామ్యూల్ ఆనంద్ ఏకసభ్య కమీషన్ కు చట్టబద్దత లేదు,శామ్యూల్ ఆనంద్ ఇచ్చే సిఫార్స్ కూడా చెల్లుబాటు కాదు.ఇదే విషయాన్ని గతంలో స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర దాఖలు చేసిన కేసులో రాష్ట్రాలకు ఇతర కులాలను ఎస్టీలో చేర్చమని సిఫారసు చేసే అధికారం లేదని దానికి సంబంధించి ఎలాంటి కమిషన్ వేసే అధికారం కూడా రాష్ట్రాలకు ఉండదని స్పష్టం చేస్తూ 5 మందితో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తమ తీర్పులో స్పష్టం చేసింది.వైసీపీ ప్రభుత్వం బోయలకు గిరిజనులకు మధ్య గొడవలు సృష్టించి ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తుంది.గత పాలక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనగారినవర్గాలకు అన్యాయం చేశాయి. గతప్రభుత్వ వైఫల్యం వల్లనే ఇలాంటి డిమాండ్లు పుట్టుకొస్తున్నాయి.బోయ వాల్మీకులపట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బోయల అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి సంక్షేమపథకాలు అమలుచేయాలి. మండల యువ నాయకులు పాంగి నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

# 54మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన 27వవార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి



విశాఖపట్నం : ద్వారాకానగర్ 6వ లైన్ లో గల గ్రామ సచివాలయంలో 54 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలం పట్టాలు పంపిణీ 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి చేతులు మీదుగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందపురం మండలం కనసం గ్రామంలో ఉన్న లే - అవుట్ నందు ఈ స్థలాలు కేటాయింపు జరిగిందని ప్రస్తుతం 54 మందికే పట్టాలు వచ్చాయని త్వరలోనే మిగతా లబ్ధిదారులకు కూడా వస్తాయని ఆయన తెలియచేశారు. అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారులకు ఏ పథకానికి ఎంపిక కాకపోయినా తనకు నేరుగా తెలియచేస్తే సంబంధిత అధికారు లతో మాట్లాడి సమస్య పరిష్కరింపచేస్తానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సచి వాలయ కార్యదర్శులు మోహనరావు, నాగేశ్వర రావు, రవితేజ, సంతోష్ కుమార్ మరియు 27వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, సత్యరాజ్, కోరాడ రమణ, సూరిబాబు, వెంకట సత్యనారాయణ, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందు తలుపులెందుకు మూసేసారో.. ?



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ప్రజలకు సేవలందించే ఇదొక ప్రభుత్వ ప్రధాన కార్యాలయం. ప్రతిరోజు కార్యాలయ సిబ్బందితోపాటు, నిత్యం పలు సమస్యలపై అనేకమంది ఈ కార్యాలయంకు వస్తూ ఉంటారు. రెండేళ్లుగా తహసిల్దార్ కార్యాలయం ముందు తలుపులు తీయకుండా ఎందుకు మూసేసారో...? అని పలువురు అంటున్నారు. రెండు తలుపులు మూసి ఉండడంతో రెవెన్యూ పనులపై వచ్చిన వారు కొంతమంది తహసిల్దార్ కార్యాలయం ఎక్కడ అని అడుగుతున్నారు. దీంతో రెవెన్యూ పనులపై వచ్చేవారికి తీవ్ర ఇబ్బందిగా మారింది. రెవిన్యూ అధికారులు ఎందుకో ముందు తలుపులు మూసేసి విధులు నిర్వహిస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నది ప్రజల అవసరాలకే కానీ అధికారులు తమకు నచ్చినట్లుగా వ్యవహరించడానికి కాదు కదా అని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ముందు తలుపులు తీస్తారో అంతా మా ఇష్టం అన్న రీతిలో ఉంటారో వేచి చూడాలి మరి.

# ముగింపు ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సబ్బవరం లో 4రోజుల పాటు జరిగిన టీచింగ్ అట్ ది రైట్ లెవల్ ముగింపు కార్యక్రమం కోర్సు డైరెక్టర్ యస్. అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాతూ నాలుగు రోజులు పాటు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాటశాల స్థాయిలో అమలు చేసి 3,4,5 తరగతుల విద్యార్థులకు తెలుగు, గణితంలోబేస్ లైన్ పరీక్ష నిర్వహించి, వారి స్థాయి లకనుగుణంగా విద్యార్థులను గ్రూపులుగా విభజించి బోధన చేయాలని కోరారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ హరికృష్ణ, కరీముల్లా, నాగమణి, సురేంద్ర సి.అర్.పి లు కళభారతి, రమణ పాల్గోన్నారు.

# జిల్లా కలెక్టర్ పేరుతో మరో మారు టోకరా

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో దొరకని ఆసరా



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పేరుతో మరో మారు ఉద్యోగార్దులకు టోకరా తినిపించారని నర్సీపట్నం డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు ఆరోపించారు. గురువారం ఆయన ఇక్కడ విలేకరు లతో మాట్లాడారు. ఇటీవల విశాఖపట్నంలోని విమ్స్ ఆసుపత్రిలో పలు విభాగాలకు సంబంధించి ఎటువంటి సమాచారం లేకుండా, తమకు నచ్చిన వార్కి పోస్టులను భర్తీ చేసిన విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందారన్నారు. దీంతో మరోమారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారు.. సదరు పోస్టులు విషయంలో అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేయాలని, అలా గ్రీవెన్స్ కు వచ్చిన వారంతా గురువారం 11 గంటలకు కార్యాలయంలో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ కు హాజరుకావాలని దరఖాస్తుదారులకు ఫోన్లు చేసి రప్పించారు అన్నారు. ఉదయం 11 గంటలకే రమ్మన్న అధికారులు సాయంత్రం నాలుగు గంటల వరకు వారిని కన్నెత్తైన చూడలేదన్నారు. వారు ముందుగా అనుకున్న ప్రకారమే కేవలం వారు అనుకున్న 13 మందికి మాత్రమే ఒక విభాగానికి సంబంధించి సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసి మిగతా వారిని పొమ్మనడం దారుణమైన చర్యగా ఆయన అభివర్ణించారు. అటువంట ప్పుడు జిల్లా కలెక్టర్ పేరుతో అంతా పారదర్శకంగా జరుగు తుందని ప్రకటనలు ఇచ్చి గతంలో వారు అనుకున్న 13 మందికి మాత్రమే సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయడం పట్ల పలు అనుమానాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు.ఇదే విషయాన్ని అడిగేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి కి ఫోన్ చేసినా స్పందన లేదన్నారు. అక్కడ అధికారులు కార్యాల యంలోనికి ఎవర్ని రాకుండా గట్టి బందో బస్తు, అరుపులు, కేకలతో భయ భ్రాంతుకు గురిచేసారన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పుడైనా స్పందించకపోతే వైద్యారోగ్య శాఖ అధికారులను గాడిలో పెట్టకపోతే.... తాము ముందుగా అనుకున్న అభ్యర్థులకు మాత్రమే రెండో మారు కూడా పోస్టులు కేటాయించే ప్రమాదం లేకపోలేదని ఆయన అన్నారు.ఫోన్ చేసి పిలిచి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయులేనప్పుడు అందర్నీ అభ్యంతరాలు ఉంటే తెలుపుకోవాలని, దరఖాస్తు చేసుకోమని వారందరినీ రమ్మని ఎందుకు ఫోన్లు చేసి రప్పించారని ఆయన ప్రశ్నించారు.

# సత్య దీక్ష వ్రతకల్పం పుస్తకమును ఆవిష్కరించిన ఆలయ ఈవో ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి



అన్నవరంచ (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న శ్రీ సత్య దీక్షలు ఈనెల 21వ తారీఖు నుంచి అనగా ఆశ్వీజ మఖ నక్షత్రం నుండి ప్రారంభమై కార్తీక మఖ నక్షత్రం రోజు వరకు నిర్వహిస్తారు.ఈ దీక్ష యొక్క విధి విధానాలు నియమ నిబంధనలు నిత్య పూజా విధానం తెలుపుతూ దాతల సహాయంతో ముద్రింపబడిన శ్రీ సత్య దీక్ష వ్రతకల్ప పుస్తకములను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఏసీ రమేష్ బాబు, పిఆర్వో కొండలరావు, ఏఈఓ ఎల్.శ్రీని వాస్, మరియు గుల్లా.దాసు, బండారు. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా పిల్లలు కోసం నేడు రక్తదాన శిబిరం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నేడు అనగా శుక్రవారం భీమిలి పోలీస్ స్టేషన్ నందు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3వరకు పిల్లకోసం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఒఎస్జి,ఎ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సభ్యులు చెప్పారు. తలసేమియా జన్యుపరమైన వ్యాధనీ ఈ వ్యాధి సోకిన పిల్లలు ప్రతీ 15 రోజులకు ఒకసారి రక్తం రీప్లేస్ చేసుకోవాలనీ లేకపోతే పిల్లలు చనిపోతారనీ చెప్పారు.

పిల్లల ఆయుష్ పెంచడం కోసమని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, దాతలు ఎవరైనా ఉంటే భీమిలి పోలీస్ స్టేషన్ నందుకి వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనీ కోరారు. వివరాలకై శివ 9000728120,అరవింద్ 6303461661 నంబర్లు సంప్రదించాలనీ వారు కోరారు.

# సర్పంచ్ లేకుండా గ్రామసభ నిర్వహిస్తారా..

## - అభివృద్ధికి ఎవరు ఆటంకమో తెలుసుకోండి

## - కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : సర్పంచ్ లేకుండా గ్రామసభ నిర్వహించి గ్రామ అభివృద్ధికి ఆటంకం పరుస్తున్న మని ఆరోపించడం సరైనది కాదని దీనిపై జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి తెలిపారు. గ్రామంలోని తన నివాసం వద్ద గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

గ్రామ కార్యదర్శి వైసీపీ నాయకుల చెప్పుచేతల్లో ఉండి గ్రామ పంచాయతీ పరిపాలనా విధానానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు ఏం చెబితే అది చేయడం తప్ప, కనీసం సర్పంచ్ తో సంప్రదించకుండా గ్రామ సభ ఎజెండా అంశాలు నిర్ణయించి తమతో సంతకం చేయించుకోవాలని చూడడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీలో ఏమి రికార్డులో ఉన్నాయో తనకు తెలియదని, తెలుసుకోవడానికి ప్రయత్నించిన ఇంత వరకు పనిచేసిన కార్యదర్శులు ఎవరు సహకరించలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను ఎంపీటీసీగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన బోరును తీసేసి వాటి సామాన్లతో మరలా కొత్త బోరు తీసి బిల్లు పెట్టాలని ఒత్తిడి చేశారన్నారు. కనీసం మెజార్టీ వార్డు నెంబరులు కూడా వెళ్లకుండా గ్రామ సభలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ఆటం కం పరుస్తున్నామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎవరు అభివృద్ధిని ఆటంకపరిచే పనిలో ఉన్నారో గ్రామ ప్రజలకు తెలుసునన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి అధికార దాహంతో మాపై ఆరోపణలు చేస్తే సహించం అన్నారు. ఈ కార్యక్రమంలో...

ఉప సర్పంచ్ సింహాచలం నాయుడు, వార్డు మెంబర్లు ఆదిరెడ్డి దేవి, సత్య వేణి, సత్యవతి, అర్జున్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు జన సైనికులు సిద్ధం కండి

## జనసేన మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభానున్యూస్) : ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు జనసేన పార్టీ జనసైనికులు సిద్ధంకండి అని జనసేన పార్టీ అరకు నియోజకవర్గం మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా బుధవారం ప్రకటనల ద్వారా జన సైనికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సమస్యలతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం పట్టించుకునే దాఖలు కనిపించలేదని , సమస్యలు వెలికితీసి రాష్ట్ర ప్రభుత్వానికి లైవ్లో చూపిస్తూ వాటి పరిష్కారం కోసం వినతులు ద్వారా శాంతి యుతంగా నిరసనలు చేస్తుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా జనసేన పార్టీ నాయకుల మీద జనసైనికులు మీద తప్పుడు కేసులు బనాయిస్తూ ఉద్యమాలను అణిచి వేసే ధోరణిగా ఓ పక్క వ్యవహరిస్తూనే, అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇలాంటి నీచమైన రాజకీయం ఈ ప్రభుత్వం చేస్తుంటే తప్పని వేలెత్తి చూపించే జన సైనికులు మీద దమన కాండ విడిస్తుంది. ఏదేమైనప్పటికీ మన జాగ్రత్తలో మనం ఉంటూ ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు సిద్ధపడి ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. కావున ప్రతి ఒక్క జన సైనికులు గ్రామాల్లో ఉన్న సమస్యలను వెలికి తీసే సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వాటి పరిష్కారం కోసం ప్రభుత్వానికి సూచించాలని, లేనిపక్షంలో సమస్యల పరిష్కారం అయినంత వరకు ప్రభుత్వంతో ప్రజల పక్షాన నిలబడి పోరాడాల్సిన బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

ముఖ్యంగా గి రిజన గ్రామాలలో గత ప్రభుత్వ హయాం లో ఇచ్చిన ఎన్టీఆర్ ఇల్లు లకు నేటి వరకు ఈ ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడం వలన మొండి గోడలకు పరిమితమైందని, మరణించిన కుటుంబానికి నేటి వరకు ఇన్సూరెన్స్ బీమా చెల్లించలేదని. కనీస మౌలిక సదుపాయాలు కూడా ఈ ప్రభుత్వం కల్పించలేదని తెలిపారు.

ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలా క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకెళ్ళాను రూపా యలు ప్రతి ఒక్కరు కదలిరావాలని... కలిసి రావాలని.. ఐక్యమత్యంతో మనమందరం ముందుకు వెళ్లాలి.. ప్రతి ఒక్కరు సిద్ధపాటు కలిగి ఉండాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ..జన సైనికులకు పిలుపునిచ్చారు.

## రావులమ్మపాలెంలో
# సమగ్ర భూ రీసర్వే ప్రారంభం



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని సబ్బవరం అంతకాపల్లి గ్రామ పంచాయతీ, రావులమ్మ పాలెంలో గ్రామంలో గ్రామ రెవిన్యూ పరిధిలో సమగ్ర భూములు రీ సర్వే గురువారం సర్వే అధికారులతో కలిసి గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవిందా ముఖ్య అతిథులుగా పాల్గొని, కొబ్బరికాయ కొట్టి భూములు రీ సర్వే కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ రికార్డులు స్వచీకరణలో భాగంగా చేపడుతున్న సమగ్ర సర్వే వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామంలోని రైతులంతా అధికారులకు సహకరించాలని కోరారు. రైతులు తమ సాగులో ఉన్న భూములను చూపించి సర్వే చేయించుకోవడం వల్ల ఖచ్చితమైన కొలతలతో రెవిన్యూ రికార్డులో నమోదు చేయించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ వార్డు మెంబర్లు, సర్వేయర్ శ్రీనివాసరావు, సెంట్రల్ సర్వే డిపార్ట్మెంట్ నిర్వాహకులు, అధికారులు, గ్రామం ప్రజలు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న వరుపుల. తమ్మయ్య బాబు దంపతులు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వరుపుల.తమ్మయ్యబాబు దంపతులు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా ఆలయ అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్దానిక జనసేన పార్టీ సీనియర్ నాయకులు బండారు.వెంకట రామారావు,వనపర్తి.అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణ ప్రతిపక్షాలకు మింగుడు పడటం లేదు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జనసేన పవన్ కళ్యాణ్ సహనాన్ని కోల్పోయి చెప్పులు చూపించటాన్ని ఖండిస్తున్నామనీ సిజెఎం కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. 3 రాజధానులను సమర్థించి ఉత్తరాంధ్ర ప్రజలు ఉమ్మడిగా వికేంద్రీ కరణకువిశాఖ గర్జన ద్వార మద్దతు తెలిపితే ప్రతిపక్షాలకు మింగుడు పడటం లేదనీ, వర్షంలో కూడా విశాఖ గర్జనకు వచ్చిన ప్రజలకు ధన్యవాదాలు అన్నారు. ఉత్తరాంధ్ర లోఅన్ని ప్రాంతలు అభివృద్ధి చెందాలనే మంచి ఉద్దేశంతో ఉత్తరాంధ్ర ప్రజలు ఆకాంక్షను విశాఖ గర్జన ఉద్యమంతోఅందరికీ తెలిసిందనీ, ఇదిచూసి ప్రతిపక్షాలు బుద్ధి తెచ్చుకుంటే మంచిదనీ తెలిపారు.అల్లర్లు సృష్టించి విశాఖ గర్జన ఉద్యమాన్ని నీరు గార్చారని చూస్తే,అటువంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారనీ ప్రతిపక్షాల వారికి విశాఖ ప్రజల ఓట్లు కావాలే గాని, 3 ప్రాంతాల ప్రజలు బాగుపడాలనే సదుద్దేశం లేదనీ అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి మంచి ఉద్దేశంతో వికేంద్రీకరణ చేయాలనే ఆయన సంకల్పము నకు విశాఖ గర్జన ఉద్యమం తో విజయవంతం చేయడమే మంచి శుభ సూచకమనీ మూడు రాజధానులకు మద్దతుగా విశాఖ గర్జన ప్రజాగర్జనగా విజయవంతం చేసిన ఉత్తరాంధ్ర ప్రజలందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల
## నమోదు కార్యక్రమంను నిర్వహించిన టీడీపీ



అనంతగిరి (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి గాడు. చిన్ని కుమారి లక్ష్మి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు కార్య క్రమంలో మాజీ జడ్పీటీసీ కొట్యాడ అప్పారావు జిల్లా కార్యవర్గ సభ్యులు మోస్య జోగులు సమర్డి ధోన్ను మాజీ సర్పంచ్ దేముడు నియోజకవర్గ ఎస్టీ సెల్ కార్యదర్శి గాలి నరేంద్ర రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ పెరు మల నిర్మల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి సుందర రావు టీడీపీ నాయకులు భీం పోలు శివ, పుష్పానందం, బిడ్డ లక్ష్మణరావు, బిడ్డ గంగులు, కళరాజు, తది తరులు పాల్గొన్నారు

## బీచ్‌రోడ్ లో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి- విశాఖ పట్నం బీచ్ రోడ్ డైట్ హాస్టల్ దగ్గర ఉన్న రోడ్ గతుకులతో నిండి ఉంది.దాని వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గెడ్డ లో ఉన్న నీరు రోడ్ పై పారుతుండడం వలన రోడ్ అంతా గోతులు పడటం తో ద్విచక్ర వాహనం పై వెలుతుండడంతో బండి స్కిడ్ అయి కిందకు పడి వాహనదారులు గాయాలపాలవుతున్నారు. అంతేకాకుండా ఇటీవల వర్షాల వల్ల ఇసుక మేటలు రోడ్ పైకి రావడం అలాగే ఈ రోడ్ లో రాత్రి వేళల్లో వీది దీపాలు లేకపోవడం వలన ఎదురు గా వస్తున్న వాహనం లైట్ ముఖాలు మీద పడడంతో వాహనదారులు ప్రమాదాలు కు గురవుతున్నారు. ఆర్ అండ్ బి అదికారులు దీని పై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



ఐ.పోలవరం : గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఈ రోజు ఐ.పోలవరం మండలం, జి.మూలపాలెం సచివాలయం పరిధిలోనిప్రతి కుటుంబం లో ప్రభుత్వం ద్వారా లబ్దిదారులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పధకాలు గురించి వివరించిన ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు గౌరవ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, రోడ్లు మరియు సంక్షేమ పధకాలు కి సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని వెంటనే అమలు అయ్యేలా చర్యలు తీసుకుని లబ్ధిదారులకు అందేలా చూడాలని సచివాలయ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీపీ మరియు జడ్పి టిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ సర్పంచులు, సొసైటీ అధ్యక్షులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిని రగిలించే "చదువే నీ ఆయుధం"
## - వేడుకగా ప్రీమియర్ షో ప్రదర్శన



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : మనిషి మనుగడకు చదువు చుక్కని వంటిదని "చదువే నీ ఆయుధం" చిత్రం నిరూపించింది. ఇప్పటికీ సమాజంలో అనేకమంది చదువుకు దూరంగా ఉన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో చదువు అందని ద్రాక్షగా ఉందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఇదే ఇతివృత్తాన్ని కథ బాగా తీసుకొని నిలిచిన చిత్రమే చదువే నీ ఆయుధం. శ్రీ దత్తాత్రేయ ఎంటర్ ప్రైజెస్ బ్యానర్ పై లూటుకుర్తి త్రినాధరావు కథ, మాటలు, స్క్రీన్ ప్లే దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నిర్మాత సొన్నాతి రామ నరసింహులు. లిచదువే నీ ఆయుధం..లి చేరుకో గమ్యం చిత్రం డిఓపి ప్రీమియర్ షో గురువారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శించారు. ఏజెన్సీ ఏరియాలో మద్యానికి బానిసైన ఓ వ్యక్తి బిడ్డడ్ని, భార్యని ఇంటిని కూడా పట్టించుకోకుండా త్రాగుడే ధ్యేయంగా ఉంటాడు. కొడుకుని చదివించి ప్రయోజకుడ్ని చేయాలని భార్య జీవితాశయం. అయితే భార్య ఇంట్లో లేని సమయం చూసిన భర్త.. తన బిడ్డ ని పట్నంలో పెద్ద చదువు చదివిస్తానని పట్టుకెళ్లి ఓ వ్యక్తికు ఇంటి పనోడిగా విక్రయిస్తాడు. ఈ సంగతి భార్యకు తెలుస్తుంది. కొడుకుని కాపాడుకోడానికి ఎన్నో పాట్లు పడి కొడుకుని విడిపించుకుంటుంది. ఆతర్వాత ఆ ఏజెన్సీ యువకుడు అంతరిక్షానికి సంబందిన సైన్స్, టెక్నాలజీస్ బాధ్యతల్ని నిర్వర్తించే యుఎస్ ప్రభుత్వ సంస్థ నాసాకు ఎంపికవుతాడు. జ్ఞాన పరంగా ఉన్నత శిఖరాలకు చేరుకొని తను పుట్టిన ఏజెన్సీ ప్రాంతానికి గర్వకారణంగా నిలువడంతో చిత్రం ముగుస్తుంది. ఈ చిత్రంలో తండ్రిగా రవి నాగ్, తల్లిగా శ్రావణ సంధ్య, విలన్ గా నాగరాజు, ఇతర తారాగణంలో దీపాగుప్తా, శెట్టి పాల్గుణ, అప్పారి సత్యనారాయణ, ఉమా శంకర్ సూర్యకుమారి, రమా, కదిరి నటించారు. సాంకేత వర్గం బోలే శావలి బొల్లా విజయ్ సంగీతం, డిఓపీ తిరుమల రొడ్రీ గజ్, ఎడిటర్ శ్రీధర్ పట్నాయక్, అసోసియేట్ డైరెక్టర్స్ రవి వెంకట కృష్ణ కిరణ్, ప్రసాద్ ఏలూరి సినిమా లో చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రాఖేష్ రెడ్డి, రమేష్ పోతల, సినీ హీరో, దర్శక నిర్మాత ఆర్ యాద కుమార్, విశాఖ సంగీత కళాకారుల ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు తదితరులు హాజరై చిత్ర యూనిట్ ని ప్రశంసించారు. -చెన్నా

# జనగనన్న పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు



అనంతగిరి (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి లివైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నూటికి నూరు శాతం హామీల నెరవేర్పే లక్ష్యంగా తమ పరిపాలన కొన సాగిస్తుండ డంతో..సంక్షేమ పథకాల లబ్ధిదారుల మోముల్లో పచ్చని చిరునవ్వు వెల్లు విరుస్తున్నాయనిని అన్నారు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రజా ప్రభుత్వ పాలనతో పాటు అంతకుమించి చిత్తశుద్ధికి పెద్ద పీట వేస్తూ సంక్షేమ పథకాలన్నీ నిర్దిష్ట సమయానికి లబ్ధిదారులకు చేరవేయుటలో కంకణం కట్టుకొని పనిచేస్తుంది జగన్ సర్కార్ అని తెలియజేశారు ఆయన! రాష్ట్ర ప్రజా నాయకుడు జగనన్న నిర్దేశించిన లిగడపగడపకు మన ప్రభుత్వంలి కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ఆయా సచివాలయాల్లో నిర్విరామ పర్యటనలు చేస్తూ... కార్యక్రమాలు విజయ వంతం చేస్తున్నారు అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మండలంలోని "నరసింహారాజు పురం పంచాయతీ, సచివాలయం (10390637) ప్రధాన కేంద్రం నుండి మొదలు లిటికివలస, గుత్తపుగుడ్డి, కొత్తవలస బుడి మామిడివలస " గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనూహ్యమైన ప్రజా మద్దతుతో సాగింది.

ఈ కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ విధిగా హాజరై లి285 గడపలకు వెళ్లిలి లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ వారికి చూపిస్తూ.. సచివాలయం, వాలంటీర్ల ద్వారా అవన్నీ వారికి అందాయే లేదో అని అడిగి తెలుసుకున్నారు. బినవరత్నాల్లోని అమ్మ ఒడి రైతు భరోసా జగనన్న తోడు విద్యా దీవెన వసతి దీవెన వంటి పథకాలను స్పష్టంగా వివరించిన గిరిజన నేత ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వారికి స్పష్టం చేశారు.

అనంతరం గ్రామస్తులతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే, గ్రామంలోని పలు మౌలిక అవసరాలను అడిగి తెలుసుకుని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు ముగిసిన వెనువెంటనే సంబంధిత సమస్యలను నూరు శాతం నెరవేరుస్తామని హామీ ఇచ్చారు ఆయన.బిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లిచెట్టి పాల్గుణ పాటు, ఎంపీపి: శెట్టి నీలవేణి,లి స్థానిక సర్పంచ్: లిసన్నమ్మ , స్థానిక ఎంపిటిసి: తడబారికి మితుల,లి రాష్ట్ర వైసిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి: లిశెట్టి గంగాధర్ స్వామి,లి వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు: లిశెట్టి ఆనంద్, పిఏసియస్ చైర్మన్: పాడి కృష్ణమూర్తి, సర్పంచ్లు: లిమజ్జి అప్పారావు ,పాగిఅప్పారావు, గుమ్మకోట ఎంపిటిసి : కెలాయి తవిటినాయుడు, మండల కో-ఆప్షన్ సభ్యులు: షేక్ మదీనాలి వైసిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి: దానియేలు, అరకులోయ ఏ.ఎం.సీ డైరెక్టర్: మజ్జి గురు, వైసిపి మండల పార్టీ కార్యదర్శి: లినవీన్, మాజీ సర్పంచ్ లు: రవి, జన్ని అప్పారావు, పొట్టమ్మ, సీనియర్ నాయకులు: ప్రభుదాస్, రామయ్య,గంగులు,లి ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతులకు అందుబాటులో హెరిటేజ్ డెయిరీ సేవలు
## రీజనల్ మేనేజర్ పి.నాగఅప్పారావు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతులకు అందుబాటులో సేవలు అందించేందుకు హెరిటేజ్ డెయిరీ నూతన పాలసేకరణ కేంద్రం ఏర్పాటు చేసిందని డెయిరీ రీజనల్ మేనేజర్ పి నాగ అప్పారావు అన్నారు. గురువారం ఎలమంచిలి మండలం వెంకటాపురం గ్రామంలో ఆయన హెరిటేజ్ డెయిరి నూతన పాలసేకరణ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతులకు అండగా ఉంటూ హెరిటేజ్ కి పాలు సరపరా చేసే పాడిరైతుల పాడిపశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే రైతులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు . హెరిటేజ్ డెయిరీ జిల్లాలో అన్ని డెయిరీల కంటే పాలకు ఎక్కువ రేటు చెల్లిస్తుందన్నారు. అదేవిధంగా హెరిటేజ్ భీమా సౌకర్యం కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ ఏరియా మేనేజర్ జి గోవిందరావు, అచ్యుతాపురం శాఖ హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, ఆర్ వై నాయుడు, కె వెంకటరెడ్డి, కె.లావప్పారావు, పాడురైతులు అప్పారావు, ప్రకాష్ రావు, మాణిక్యం, మహాలక్ష్మి తదితర రైతులు పాల్గొన్నారు.

**భారత్ సమాజ్ పార్టీ శ్రీకాకుళం పర్యటన భారత్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీకాకుళం జిల్లాలో ఆంధ్ర ప్రదేశాలలో పలు గ్రామాల్లో శ్రీకాకుళం ఎచ్చెర్ల భోగాపురం రణస్థలం చిలకపేట అనేకమైనటువంటి గ్రామాలు పర్యటించడం జరిగింది. భారత్ సమాజ పార్టీ పరిచర్య కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఒక ఉన్నతమైనటువంటి స్థాయిలో నడిపించే దిశ ఈ ప్రజలదే అని చెప్పి ప్రచారం చేశారు భారత్ సమాజ్ పార్టీ కార్యవర్గము ఈ యొక్క భారత్ సమాజ్ పార్టీ కార్యవర్గముకు గౌరవనీయులు శ్రీకాకుళం జిల్లా రిటైర్డ్ ఐఎ ఎస్ ఆర్ అప్పారావు ు జాతీయ అధ్యక్షులు చింతాడ సూర్యంకి ఆశీర్వదించారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో అడుగడుగునా వారికి గౌరవాన్ని ఇవ్వటం అనేది జరిగింది అని చెప్పి తెలియజేయడము జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయ కులు మల్లు వలస, సూర్యనారాయణ, గండి రాజేశ్వరీ పొట్నూరు కోటేశ్వరరావు, జోతిష్, రమేష్, అప్పలరాజు మొదలగు నాయకులు పాల్గొన్నారు.**



# నిద్రలేమి సమస్యను నివారించే.. హెల్తీ బెడ్ టైమ్ డ్రింక్స్



**రాత్రుళ్ళు** నిద్రించడానికి సమస్యగా ఉందా? అలాంటి వారికోసం నిద్రలేమి సమస్యకు పరిష్కారం ఉంది. నిద్రలేమి సమస్యను నయం చేసుకోవడానికి వివిధ రకాల మందులు, వంటింటి చిట్కాలు, ఆయుర్వేద ట్రీట్మెంట్స్ మరియు ట్రిక్స్ తో ఇప్పటికి విసిగెత్తిపోయారా? అయితే ఇవన్నీ కాకుండా కొన్ని బెవరేజెస్ (పానీయాలను )మీరు ఎప్పుడైనా ట్రై చేశారా? ఈ పానియాలు మీరు రాత్రుల్లో త్రాగడం వల్ల గాఢంగా మరియు పీస్ ఫుల్ గా నిద్రించేలా చేస్తాయి. నిద్రకు ఉపక్రమింపచేసే 13 ఆశ్చర్యకరమైన ఆహారాలు రీసెంట్ గా జరిగిన ఒక పరిశోధన ప్రకారం రాత్రి సమయాల్లో 8 రకాల పానీయాలు నిద్ర బాగా పట్టేందుకు ఉపయోగపడు తాయని కనుగొన్నారు . ఈ ఎఫెక్టివ్ డ్రింక్స్ మీరు గాఢంగా నిద్రపోయేలా చేయడం మాత్రమే కాదు, మరుసటి రోజు మీరు మరింత ఉత్సహాం, ఆరోగ్యంగా.. అందంగా కనబడేలా చేస్తాయి. వార్మ్ టీ, హెర్బల్ టీ , చాక్లెట్ టీ మరియు మరికొన్ని పానీయాల లిస్ట్ ను మీకోసం..మీరు ప్రయత్నించడం కోసం ఉన్నాయి. వీటిని ప్రయత్నించి మంచి నిద్రను పొందండి. ఇటు అనారోగ్యాన్ని... అటు నిద్రాభంగి మను కలిగించే 10 ఆహారాలు.. బాగా నిద్రపట్టాలంటే కాఫీకి దూరంగా ఉండాలి. ఇది మిమ్మల్ని మేల్కొనేలా చేస్తుంది. మరియు రాత్రుల్లో తీసుకొనే పానియాల్లో షుగర్ చేర్చకుండా తీసుకోవడం వల్ల మరింత యాక్టివ్ గా పనిచేస్తాయి.

మంచిగా నిద్రపట్టేలా చేస్తాయి. మరి 8 బెస్ట్ బెడ్ టైమ్ బెవరేజెస్ ఏంటో ఒక సారి ఈ క్రింది లిస్ట్ ద్వారా తెలుసుకుందాం. మంచి నిద్రతో మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...

**హాట్ చాక్లెట్:** పాలలో హాట్ చాక్లెట్ సిరఫ్ ను మిక్స్ చేసి త్రాగడం వల్ల పొట్ట నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది మరియు నరాలను విశ్రాంతి పరుస్తుంది.

**మింట్ టీ:** కొద్దిగా నిమ్మరంస మిక్స్ చేసి పుదీనా టీని త్రాగడం వల్ల చిన్న పిల్లలు నిద్రపోయినంత గాఢంగా మీరు నిద్రపోతారు. మీరు నిద్రించడానికి ఒక గంట ముందు ఈ టీని ప్రయత్నించండి.

**చామంతి టీ:** చమోమెలీ టి స్మూతింగ్ బెవరేజ్. రాత్రి పడుకొనే ముందు ఒక గంట ముందుగా త్రాగాలి. ఈ టీ త్రాగడం వల్ల నరాలను విశ్రాంతి పరుస్తుంది మరియు ఒత్తిడి తగ్గిస్తుంది.

**కోక్:** చాలా మంది ఎక్కువగా ఇష్టపడే మరో బెవరేజ్ హాట్ కోక్. నిద్రలేమితో బాధపడే వారు వేడిగా ఉండే కోక్ త్రాగితో స్మూత్‌గా నిద్రపట్టే స్తుంది. దీన్ని మీ డైలీ హ్యాబిట్ గా మార్చుకోవాలి.

**గోరువెచ్చని పాలు:** నిద్రలేమితో బాధపడుతు న్నట్లైతే మీరు ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక స్పూన్ హనీ మిక్స్ చేసి నిద్రించడానికి ఒక గంట ముందు త్రాగితే మంచి నిద్రపడు తుంది.

**బాదం మిల్క్:** బాదం మిల్క్ లో విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల, బాదం పౌడర్ ను గోరువెచ్చని పాలలో మిక్స్ చేసి రాత్రి నిద్రించ డానికి ముందు త్రాగాలి.

**హనీ మిల్క్:** ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేసి త్రాగడం వల్ల వెంటనే నిద్ర పట్టేస్తుంది.

**అల్లం టీ:** వేడి వేడి జింజర్ టీ త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. పొట్ట లైనింగ్ కూల్ గా ఉంటుంది. గుడ్ నైట్ రెస్ట్ పొందుతారు.





# ప్రేగు క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ ఆహారాలు తినడం తప్పనిసరి



**పెద్ద** ప్రేగును ప్రక్షాళన (శుభ్రం) చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పెద్దప్రేగు శుభ్రపడటం వల్ల శరీరంలోని మలినాలు మరియు విషాలు శరీరం నుండి బయటకు స్రవించ బడుతుంది. దాంతో డిటాక్సిఫికేషన్ వల్ల చర్మం అందం పెరుగుతుంది. పెద్దప్రేగు సరిగా పనిచేయ నట్లైతే మీరు మలబద్ధకం మరియు జీర్ణ మరియు పొట్టకు సంబంధించిన రోగాల భారిన పడేలా చేస్తుంది. కాబట్టి పెద్దపేగు సక్రమంగా పనిచేయా లన్నా.. మలబద్ధకం మరియు జీర్ణ సమస్యలను నివారించాలన్నా ఫైబర్ రిచ్ ఫుడ్స్ బాగా సహాయపడు తాయి. వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి. పెద్ద పేగులో వచ్చే మలబద్దకం వంటి చాలా సాధారణ సవుస్యలను మంచి ఆహారంతోనే నివారించవచ్చు. పురుషుల్లో లైంగిక సామర్థ్యంను పెంచే ఆహారాలు అంతేకాదు... ఇదే ఆహారంతో పెద్ద పేగుకు వచ్చే తీవ్రమైన సవుస్య అయిన క్యాన్సర్ లాంటి వాటినీ సవుర్థంగా నివారించవచ్చు. పెద్దపేగులో జీర్ణమైన ఆహారం తేలిగ్గా ముందుకు కదిలేందుకు ఉపయోగపడేది ఈ పీచు పదార్థాలే. పొట్టుతో ఉండే గోధుమ, ఓట్స్, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి వంటి తృణధాన్యాల్లో, రాజ్మా, శనగలు, పెసలు, సోయాబీన్ వంటి పప్పుధాన్యాల్లో (పల్సెస్), తొక్కతో పాటే తినదగ్గ తాజా పళ్లు, తాజా కూరగాయుల్లో ఈ పీచుపదార్థాలు ఎక్కువ. పెద్ద ప్రేగు, జీర్ణాశయంను శుభ్రం చేసే 10 ఉత్తమ హోం రెమెడీస్ వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.ఈ ఫుడ్స్ తో పాటు కొన్ని హోం రెమెడీస్ కూడా అనుసరించాలి. కోలన్ శుభ్రపరచడం వల్ల చిన్న ప్రేగులో ఆరోగ్యకర మైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది . ఇది ఎనర్జీ ని అందిస్తుంది. కాబట్టి కోలన్ శుభ్రపరచాలనుకుంటే, డాక్టర్ ను సంప్రదించాలి. అంతకు ముందుగా మనం తినాల్సిన హెల్తీ కోలన్ క్లెన్సింగ్ ఫుడ్స్ ...**గార్లిక్:** వెల్లుల్లి వాసన అంటే పడనివారు చాలా మందే ఉండవచ్చు. అయితే గుండె ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, అంతే కాదు పెద్దప్రేగు ను శుభ్రపరచేటటువంటి ఆహారాల్లో ఇది ఒకటి. **తృణధాన్యాలు:** వీటిలో లోక్యాలరీస్, లో కొలెస్ట్రా ల్ కలిగి మరియు సులభంగా జీర్ణ అవ్వడానికి సహా యపడే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**గ్రీన్ టీ:** లివర్ ను డిటాక్స్ చేస్తుంది. కాబట్టి గ్రీన్ టీ ని తప్పని సరిగా త్రాగాలి. గ్రీన్ టీ బరువు తగ్గడానికి కూడా బాగా సహాయపడుతుంది.

**గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్:** గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ ఆకుకూరలు కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. (జీర్ణ కోశాన్ని) శుభ్రంగా ఉంచడానికి సహాయ పడతుంది. **నిమ్మరసం:** సిట్రస్ పండ్లు, ముఖ్యంగా నిమ్మ కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాసు లెమన్ జ్యూస్ త్రాగడం వల్ల శరీరాన్ని డిటాక్స్ చేసి మరియు శుభ్రపరుస్తుంది. శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.

**ఫ్లాక్స్ సీడ్స్:** ఫ్లాక్సీడ్స్ ల ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ యాంటీఆక్సిడెంట్స్ మరియు నేచురల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం. ఫ్లాక్ సీడ్స్ నీటిని గ్రహించి కోలన్ ను విస్త్రుతపరుస్తుంది. దాంతో టాక్సిన్ మరియు మ్యూకస్‌ను శరీరం నుండి బయటకు నెట్టేస్తుంది. దాంతో పాటు, క్యాన్సర్, గుండె జబ్బులను మరియు డయాబెటిస్ ను నివారిస్తుంది. **అవొకాడో:** అవొకాడోలో కూడా ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికం. ఇవి కోలన్ ను శుభ్రం చేస్తుంది. మరియు జీర్ణ సమస్యలను నిరోధిస్తుంది.

ఓమేగా 3 ఫ్యాటీ ఆయిల్స్ పెద్ద ప్రేగు గోడకు ఒక లూబ్రికెంట్ వలే పనిచేస్తుంది. అన్ని ఆహారపు అణువులను మరియు వ్యర్థాలను మరియు విషాలను బయటకు విసర్జింపబడుతుంది.

# కూర్మనాథ వేణుగోపాల స్వామి చరిత్ర

*పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలోని పెదకాపవరం అనే గ్రామంలో నెలకొన్ని శ్రీ కూర్మనాథ వేణుగోపాలస్వామి వారి రూపం వెనుక కొంత చరిత్ర ఉంది.. అది తెలిస్తేగాని ఈ స్వామి రహస్యం ఏంటో తెలియదు. 16వ శతాబ్ధంలో ఆనాటి పాలకులు సస్యసంపన్నమైన పెదకపవరంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని నిర్మించారు. దాదాపు రెండువందల సంవత్సరాలు ఆ వంశంవారే ధర్మకర్తలుగా వ్యవహరించి స్వామికి సకలభోగాలు జరిపిస్తూవచ్చారు.*

*18వ శతాబ్ధం చివరి రోజుల్లో ఆలయ ధర్మకర్తగా కఠారి శేషన్న వ్యవహరించారు. వారు స్వామికి పరమభక్తులు, ఒక శుభరాత్రివేళ శ్రీ వేణుగోపాలస్వామి శేషన్నకు కలలో కన్పించారు. స్వామివారి దివ్యమంగళరూపం క్రమంగా కూర్మావతారాన్ని సంతరించుకుంది. శేషన్నకు కొన్ని సూచనలు చేశారు. నిద్రలేచిన శేషన్న తన స్వప్న వృత్తాంతాన్ని గ్రామస్థులందరికీ చెప్పారు. ఆరోజు మధ్యాహ్నం అందరూ ఒక్కటిగా చేరి భగవన్నామ సంకీర్తన ప్రారంభించారు. అందరూ గొంతెత్తి కీర్తించే సమయంలో ఒక గరుడపక్షి ఆకాశంలో కనిపించింది. భక్తులందరూ లేచి మేళతాళాలతో ఆ పక్షిని అనుసరించి, ఒక అరమైలు దూరం వెళ్లాక ఒక మట్టిదిబ్బ మీద గరుడపక్షి వాలింది. అందరూ ఆ ప్రదేశాన్ని తవ్వారు. అందులో శేషన్నకు స్వప్నంలో దర్శనమిచ్చిన శ్రీ కూర్మరూపం కనిపించింది. వారి ఆనందానికి అవధులు లేవు.*

*ఆ విధంగా ప్రతిష్టించబడిన శ్రీ కూర్మనాథ వేణుగోపాలస్వామి రూపం మరెక్కడా కనిపించదు. ఆనాటి ఉయ్యూరు ఎస్టేట్ జమీందారులు 50 ఎకరాల ఈనాము స్వామికి దానమిచ్చారు. అప్పటి నుంచి స్వామివారికి నిత్యోత్సవ పక్షోత్సవాదులైన వేడుకలు మహావైభవంగా జరుగుతున్నాయి.*

*నవవిధ భక్తుల్లో దర్శనభక్తిని కోరుకునే భక్తులు ఈ స్వామి దివ్యమంగళరూపాన్ని చూసి ధన్యులవ్వాల్సిందే.*

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీా=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...

**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.


**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది. **బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ



మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.



# ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు

**మనం** నిద్రించే తీరు మన జీవితంలో ఆనందాన్ని నిర్దేశిస్తుందంటున్నారు తాజా పరిశోధకులు. కుడి వైపు కన్నా ఎడమవైపు ఒత్తిగిలి నిద్రించే వారికి మానసిక ప్రశాంతత ఎక్కువగా ఉంటుందని, వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని ఆ సర్వేలో తేలింది. ఎడమవైపు తిరిగి పడుకునే వారు రాత్రుళ్లు సాధారణంగా నిద్రలేవరట. వారికి చక్కని గాఢనిద్ర పడుతుందని ఆ సర్వే నివేదిక చెబుతోంది. కుడి వైపు తిరిగి పడుకునే వారి వదనం కళావిహీనంగా ఉంటుంది. అదే ఎడమవైపు పడుకునే వారి ముఖం ప్రకాశవంతంగా ఉంటుందట.

కుడివైపు పడుకునే వారు ఉదయం నిద్రలేవడంతోనే చికాకుగా ఉంటారట. అలాగే ఆఫీసులో కూడా వారు అశాంతిగా ఉండి ఉద్యోగంపై దృష్టిని నిమగ్నం చేయలేరట. అయితే ఎడమవైపు పడుకునే వారు ఆఫీసులో సంతోషంగా పనిచేస్తారు కాని కుడివైపు వారే బాగా గడిస్తారని ఈ సర్వే తేల్చింది. అలాగే కుడివైపు పడుకునేవారికి ఉద్యోగ జీవితం నచ్చదట.

కాని ఎడమవైపు నిద్రించే వారు తాము చేస్తున్న ఉద్యోగాన్ని ప్రేమిస్తారట. ఎడమ పక్క తిరికి పడుకునే వారు ఎంతటి గడ్డు పరిస్థితిలో అయినా నిబ్బరంగా ఉంటారట.

అదే కుడివైపు పడుకునే వారు ఏ చిన్న కష్టం వచ్చినా కలవరపాటుకు గురై మానసికంగా కుంగిపోతారట. ఎడమవైపు పడుకునే వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉండటమే కాక ఆశావాద దృక్పథంతో జివిస్తారట.

రాత్రుల్లో ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవడానికి గల కారణాలు ఎడమ వైపు తిరిగి పడుకొనే వారు అనేక వ్యాధులను నివారించుకొనే శక్తి కలిగి ఉంటారు. ముఖ్యంగా, గుండె సంబంధిత సమస్యలు, అలసట, బౌల్ మూమెంట్, మరిన్ని ఇతర సమస్యలను కలిగి ఉంటారు. కాబట్టి, మీ శరీరానికి విశ్రాంతి, మనస్సుతి కలిగి ఉండుటకు ఎడమవైపు తిరిగి పడుకోవడం చాలా ముఖ్యం. ఈ ఆర్టికల్ చదివిన తర్వాత ఎడమైపు తిరిగి నిద్రించడం ఎంత అవసరం, ముఖ్యమో మీరు గుర్తిస్తారు. ఎడమవైపు కాకుండా మరే ఇతర భంగిమలో పడుకొన్నా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది.

నిద్ర గురించి మీకు తెలియని 12 వాస్తవాలు కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ భయటకు నెట్టయేబడదు. దాంతో గుండె పనితీరు మీద మరింత ఒత్తిడి పెగుతుంది. మరియు జీర్ణ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. వెల్లకిలా పడుకోవడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి.

ఇది ఆస్తామా మరియు నిద్రలేమి వారికి చాలా ప్రమాధకరమైనది. అధిక నిద్ర వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స.! నివారణ ఎలా? కాబట్టి, ఎడమవైపు తిరిగి నిద్రించడం చాలా ముఖ్యం. అలాగే మన శరీరానికి కూడా ట్రైన్ ఇవ్వాలి. మరి ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటో ఒకసారి క్రింది స్లైడ్ ద్వారా తెలుసుకుందాం...

**తీవ్ర ఆరోగ్య ప్రమాదాలను నివారించుకోవచ్చు:** ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సులభం అవుతుంది. దాంతో అన్ని రకాల ప్రమాధకర జబ్బును నివారించుకోవచ్చు. ఎడమవైపు తిరిగిపడుకోవడం వల్ల శోషరసాలు ఎక్కువగా విడుదలయ్యి శరీరంలో టాక్సిన్స్ ను తొలగించడానికి సహాయపడుతాయి.



**లివర్ మరియు కిడ్నీల పనితీరు మెరుగ్గా ఉంటుంది:** మన నిద్రించే సమయంలో కూడా కాలేయం మరియు కిడ్నీలు మరింత మెరుగ్గా పనిచేయడానికి, శరీరంలో వేస్ట్ ప్రొడక్ట్స ను మరియు టాక్సిన్స్ ను తొలగించడానికి ఈ నిద్రాభంగిమ సహాయపడుతుంది.

శరీరంలోని అవయా వాల నుండి వేస్ట్ ను ఎడమవైపు చాలా ఎఫెక్టివ్ గా గ్రహిస్తుంది. దాంతో శరీరం శుభ్ర పడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల పొట్ట మరియు ప్రాక్రియాటిక్స్ నేచురల్ గా హ్యాంగ్ అవుతాయి. ఇది తిన్న ఆహారం మరింత ఎఫెక్టివ్ గా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**సున్నితమైన బౌల్ మూమెంట్:** ఎడమవైపు నిద్రలో ఉన్నప్పుడు, చిన్న ప్రేగుల నుండి పెద్దప్రేవుల్లోకి గ్రావిటి ద్వారా నెట్టడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలోని వ్యర్థాలను ఉదయం చాలా మృదువుగా తొలగింపుకు సహా యపడుతుంది.

**హార్ట్ ఫంక్షన్ మెరుగుపరుస్తుంది:** ఎడమ వైపు నిద్రించడం వల్ల గురుత్వాకర్షణ సహాయంతో శరీరభాగాల న్నింటికి రక్తసరఫరా జరిగి, గుండె మీద పనిభారం తగ్గిస్తుంది.

**ఉదయం అలసటను తగ్గిస్తుంది:** ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల లివర్ మరియు గాల్ బ్లాడర్ ఫ్రీగా హ్యాంగ్ అయ్యి పిత్యరసాలు వేస్ట్ కాకుండా, స్వేచ్చగా ఉత్పత్తి అయ్యేందుకు సహాయపడు తాయి. తీసుకొన్న ఆహారం చాలా సున్నితంగా జీర్ణం అవ్వడానికి సహాయపడుతుంది.

**ఫ్యాట్స్ కరింగించి, ఫ్యాటీ లివర్ ను నివారిస్తుంది:** కాలేయం మరియు పిత్తాశయం నుండి స్రవించి పిత్త రసాలు తరళీకరణ ప్రక్రియ ద్వారా కొవ్వులు జీర్ణం అవుతాయిని మనందరికీ తెలిసిన విషయమే. అయితే ఎడమవైపు నిద్ర మరింత పైత్య స్రావంకు సహాయపడు తుంది కొవ్వులు జీర్ణమవ్వడానికి సహాయపడుతుంది. దాంతో అదనపు కొవ్వులు కాలేయంలో పేరుకోకుండా నిరోధిస్తుంది.

# లగేజీ డిపాజిట్ కేంద్రంలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

– సోషల్ మీడియా పోస్ట్‌లపై స్పందించిన చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి



తిరుమల/తిరుపతి(విజయభాను న్యూస్): అలిపిరి వద్ద గల టీటీడీ యాత్రికుల లగేజీ డిపాజిట్ కేంద్రాన్ని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. భక్తుల లగేజీ బ్యాగులను సిబ్బంది ఇష్టానుసారంగా వ్యాన్ లోకి విసరేస్తూ లోడ్ చేస్తున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు వీడియో పోస్ట్ చేసిన విషయంపై వైవి సుబ్బారెడ్డి స్పందించారు. అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చైర్మన్ లగేజీ డిపాజిట్ కేంద్రానికి వెళ్ళారు. పలువురు భక్తులతో లగేజీ అప్పగింత గురించి మాట్లాడారు. బ్యాగులు తీసుకుని వాటిని వ్యాన్ లో ఎక్కించి తిరుమలకు తరలించే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు, ప్రతిపక్ష పార్టీలు చేసిన ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని చెప్పారు. భక్తుల లగేజీ కేంద్రాలు చక్కగా పనిచేస్తున్నాయని చెప్పారు.

# క్రిబ్కో చైర్మన్ చంద్రపాల్ సింగ్ తో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ భేటీ



న్యూ ఢిల్లీ (విజయభాను న్యూస్) : డిల్లీ లో క్రిప్కో చైర్మన్ చంద్రపాల్ సింగ్ ని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ చైర్మన్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ విశాఖలో పెట్టుబడులకు అనుకూలతకు సంబంధించిన పలు అంశాలను చైర్మన్ కి వివరించారు. గత వారంలో చంద్రపాల్ సింగ్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని సర్వేపల్లి లో ఏర్పాటు కానున్న క్రిబ్కో బయో విత్తనాలు ప్లాంట్ శంకుస్థాపనకు సీఎం ని ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖపట్నంలో పారిశ్రామిక రంగంగా ఎన్నో అనుకూలమైన వాతావరణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పినతో పాటు, పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వం తరుపున వుంటాయని తెలియజేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో చేపడుతున్న నూతన విధానాలను ఈ సందర్బంగా వివరించారు. క్రిభ్కో చైర్మన్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ తెలిపారు.



తిరుమల పర్యటనకు విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి శ్రీవారి ఆలయం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందచేసిన టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి.

# టిడ్కో హౌసింగ్ పంపిణీ పై పలు విభాగాల అధికారులతో జివిఎంసి కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఇల్లులేని పేదలకుఅందించే టిడ్కో ఇళ్ళ పంపిణీ కార్యక్రమం సాఫీగా జరిగేందుకు కృషి చేయాలని పలు విభాగాల అధికారులకు జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు సూచించారు. గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయం ఆయన ఛాంబర్లో అదనపు కమిషనర్లు డాక్టర్ వి. సన్యాసి రావు, వై. శ్రీనివాస రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపునాయుడు, పర్యవేక్షక ఇంజినీరు కెవిఎన్ రవి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, అసిస్టెంట్ సిటీ పోలీస్ హర్షిత, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రామారావు, ఆర్, ఎలెక్ట్రికల్ ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, ఎపిఇడిసిఎల్, పిఆర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన టిడ్కో ఇళ్ళ పంపిణీ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమంను విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులతో పాటూ ఇతర ప్రజా ప్రతినిధులు వస్తున్నందున వేదిక వద్ద పార్కింగ్, ప్రోటోకాల్స్, విద్యుత్ సరఫరా, స్టేజ్ అలంకరణ, లబ్దిదారుల తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు నిర్వహించాల్సి వుందని అందుకు ఎవ్వరికి నిర్దేశించిన పని వారు బాధ్యతగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

# జాతీయ క్రీడలలో గీతం విద్యార్థులకు పతకాలు




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవల ముగిసిన 36వ జాతీయ క్రీడా పోటీలలో ఇద్దరు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం క్రీడాకారిణిలు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పతకాలు సాధించారని గీతం క్రీడా విభాగం డైరక్టర్ అరుణ్‌కార్తిక్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ద్వారా బి.ఎ.సైకాలజీ కోర్సు అభ్యసిస్తున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రియాసాబూ ఫ్రీస్టైల్ స్కేటింగ్ (ఆర్టిస్టిక్) లో స్వర్ణపతకం సాధించగా, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థిని భూపతిరాజు అన్మిష కాంస్య పతకం సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన గీతం స్కేటర్లను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం, కేంపస్ లైఫ్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ గురువారం తేది: 20-10-2022న జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

# ఏపీలోకి అక్రమంగా తరలిస్తున్న కిలోల కొద్దీ బంగారం, నోట్ల కట్టలు పట్టివేత

విజయవాడ: ఇతర ప్రాంతాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి అక్రమంగా తీసుకొస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ మీదుగా వెళ్లే బస్సులు, రైళ్లలో ఉదయం నుంచి తనిఖీలు నిర్వహించి 13.189 కేజీల బంగారం వ్యవహారాన్ని ఛేదించినట్టు కస్టమ్స్ కమిషనరేట్ కార్యాలయం వెల్లడించింది. నెల్లూరు, ఏలూరు, కాకినాడ, సూళ్లూరుపేట, చిలకలూరిపేటలో ఒకేసారి ఆపరేషన్ నిర్వహించినట్టు తెలిపింది. వంద మంది కస్టమ్స్ అధికారులు 20 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించినట్టు వివరించింది. చెన్నై నుంచి సూళ్లూరుపేటకు బస్సులో వస్తున్న ఓ వ్యక్తి నుంచి 5కేజీల బంగారం స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. లెక్కల్లో చూపని రూ.4.24 కోట్ల నగదు కూడా పట్టుకున్నట్టు కస్టమ్స్ విభాగం వెల్లడించింది. స్మగ్లింగ్ చేస్తున్న బంగారంపై విదేశీ కంపెనీల గుర్తులు ఉన్నట్టు తేల్చింది. స్మగ్లింగ్‌కు సంబంధించి నలుగురిని అరెస్టు చేసి ఆర్థిక నేరాల కోర్టులో హాజరుపర్చినట్టు కస్టమ్స్ విభాగం తెలిపింది.

# వివాదాస్పద 22A సెక్షన్‌ను తొలగించండి

- గవర్నర్ ని కోరుతూ బిజెపి ఎంపీ జీవీఎల్ చేసిన కృషి పై రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ప్రారంభం



విశాఖపట్నం(విజయభాను న్యూస్): విశాఖ పట్నంలో ని సుమారు 40 వేలకు పైగా మధ్యతరగతిదిగుమధ్య తరగతి కుటుంబాలకు చెందిన లక్షల మంది జీవితాంతం శ్రమకోర్చి కష్టపడి సంపాదించుకున్న గృహాలను 22 ఏ రిజిస్ట్రేషన్ చట్టం ద్వారా వారు అమ్ముకునే లేదా కొనే మరియు వారసులకు అందజేసే హక్కు లేకుండా ఉన్న బాధాకరమైనటువంటి పరిస్థితి నుండి 22 ఏ సెక్షన్ తొలగించే విధంగా అవసరమైన చట్టాలు చేయడం తద్వారా వారిని కాపాడాలని,తద్వారా దిగుమధ్య తరగతి కుటుంబాలకు మేలు చేకూర్చాలని బి జే పీ ఎంపి జివిఎల్ గత కొద్ది కాలంగా తీవ్రంగా శ్రమిస్తున్న వైనం అందరికీ తెలిసినదే.. దీనికి సంబంధించి శ్రీ జీవీఎల్ అనేక ప్రెస్ మీట్ల నందు, విశాఖలో వివిధ వర్గాలకు చెందినటువంటి సామాన్య మధ్యతరగతి ప్రజలతో చర్చల లోనూ మాట్లాడిన విషయం అనేక వార్తా పత్రికలలో కూడా ప్రచురించబడింది...

ఇటీవల సెక్షన్ 22A తొలగింపుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోమని రాష్ట్ర గవర్నర్ కి లేఖ రాసి మరియు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన నేపథ్యంలో పైనుంచి వచ్చిన వత్తిడుల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విశాఖపట్నంలోని వివాదాస్పద 22 సెక్షన్ పరిశీలనకు ఇప్పటివరకు దీనిపై ప్రజా సమూహాల నుంచి వచ్చిన వినతులపై చర్చించేందుకు,సమస్యను పరిష్కరించేందుకు విశ్రాంత రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీలను ఏర్పాటు చేసి వాటిల్లో విశ్రాంత మరియు ప్రస్తుత ప్రభుత్వ అధికారులు నియమించడం పట్ల సర్వత్రా హర్ష వ్యక్తం అవుతుంది..

కొన్ని దశాబ్దాల కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములు సైతం కొన్ని 22 సెక్షన్ కిందకు వస్తూ అనేక వేలమంది దిగువ మరియు మధ్య తరగతి ప్రజలను త్రిశంకు స్వర్గంలో నెట్టి వారికి మనశ్శాంతి లోపించి, దశాబ్దాలుగా ఈ సమస్యను ఏ రాజకీయ పార్టీలు పట్టించుకోని నేపథ్యంలో ఎంపీ జీవీఎల్ ఈ సమస్య పై పనిచేయటం మొదలుపెట్టిన వెంటనే దాని పరిష్కార దిశగా ప్రయత్నాలు మొదలవడం , ఎంపీ జీవీఎల్ రాష్ట్, కేంద్రస్థాయిలో చేసిన కృషి మూలంగా 22A పై నివేదికలు కోరి,తగిన చర్యలు తీసుకోమని పైనుంచి వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా స్పందించాల్సినటువంటి పరిస్థితి ఏర్పడి వెంటనే 22 సెక్షన్ పై కమిటీలను ఏర్పరచడం పట్ల మధ్యతరగతి వర్గాల ప్రజల నుంచి హర్షం అవుతుంది. పార్టీలకు,కులాలకు అతీతంగా దిగువ మధ్యతరగతి నుంచి ఉన్నత స్థాయి వర్గాల్లో సైతం కొంతమంది కూడా 22 సెక్షన్ కు బాధితులయినందున పార్టీలు,కులాలకు అతీతంగా జీవీఎల్ చేసిన కృషిపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది..దీనిపై పలువురు దీనిపై జివిఎల్ ను అభినందించారు. దీనిపై జివిఎల్ స్పందిస్తూ తాను సెక్షన్ 22 తొలగింపునకు మరింతగా కృషి చేస్తానని విలైనంత త్వరలో సమస్య పరిష్కారం చూపించడం ద్వారా విశాఖలో 22A బాధితులకు న్యాయం అందే ప్రయత్నం చేస్తానని, తను లేఖ రాసిన వెంటనే స్పందించి దీనిపై చర్యలు తీసుకోమని కోరిన గవర్నర్ బిశ్వ భూషణ హరి చందన్ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికీ అభినందనలు తెలియజేశారు.

# నిరుద్యోగులకు శుభవార్త.. భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ

అమరావతి: నిరుద్యోగులకు శుభవార్త. ఆంధ్రప్రదేశ్‌లో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు. దాదాపు 6,511 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏపీఎస్పీలో 2,520 కానిస్టేబుల్, 3,580 సివిల్ కానిస్టేబుల్, 315 సివిల్ ఎస్ఐ, 96 రిజర్వ్ ఎస్ఐ పోస్టుల భర్తీకి సీఎం ఆమోదం ముద్ర వేశారు. ఈమేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com